
నల్లగొండ **వార్త**



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 23, ఆగస్టు 2024 | 16 పేజీలు


# ఆయకట్టు రైతులందరికి సాగునీరు వస్తుంది



16లో...

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

ఉదయ సముద్రం రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టు రైతులందరికి త్వరలోనే సాగునీరు వస్తుందని అందువల్ల రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన ఉదయ

# బోగస్ ఓట్ల ఏరివేతకు బిఎల్‌వోల సర్వే

- కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం
- వార్డుల, గ్రామ పంచాయతీల వారీగా జాబితాల తయారీకి షెడ్యూల్ విడుదల
- సెప్టెంబర్ 21న తుది జాబితాల ప్రచురణ
- స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు
- గ్రామాల్లో నెలకొన్న హడావుడి

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వము సిద్ధమవుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటర్ నమోదుకు అవకాశం కల్పించింది. 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం పేర్కొంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 20న ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా బోగస్ ఓట్లను ఏరివేసేందుకు బూతు లెవెల్ అధికారులు సర్వే ప్రారంభించారు. ఆయా బూతుల పరిధిలో ఉన్న ఓటర్ల పేర్లను పరిశీలిస్తున్నారు. మృతి చెందిన వారు, గ్రామాల నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను సేకరించి ఓటరు జాబితాల నుంచి తొలగించనున్నారు. ఈ క్రమంలోనే రెండు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బిఎల్వోలు సర్వే నిర్వహిస్తున్నారు. అర్హులైన వారంతా తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయా లేవా ఒకసారి చూసుకోవాల్సి ఉంటుంది. లేని పక్షంలో ఓటర్ నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చినందున సద్వినియోగం చేసుకోవచ్చు. ఓటరు జాబితా సవరణకు ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకటించింది. తప్పులు పునరావృతం కాకుండా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా ఓటరు జాబితా తయారు చేయనున్నారు. ఈనెల 20న ప్రారంభమైన సర్వే అక్టోబర్ 18 వరకు కొనసాగనుంది. బిఎల్ఓలు సర్వేను చేస్తున్నారు. 2018 శాసనసభ, 2024 లోక్సభ, 2019 గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాను కూడా అధికారులు పరిశీలించనున్నారు. ఒకే కుటుంబం, ఒకే వార్డుగా జాబితాలను రూపకల్పన చేయాలని కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఒక కుటుంబంలో ఓటు హక్కు ఉన్న వారంతా ఒకే వార్డు పరిధిలోకి వచ్చే విధంగా, ఒక ప్రాంత ఓటర్లంతా ఒకే వాటిలోకి వచ్చేలా విభజన చేయాలని ప్రభుత్వ ఆదేశం, దీంతో ఓటర్ల జాబితా సవరణను ముమ్మరం చేశారు. ఉమ్మడి నల్ల గొండ జిల్లాలో 12 నియోజక వర్గాలు ఉన్నాయి. 29, 20, 119 మంది ఓటర్‌లో ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475, నల్లగొండ జిల్లాలో 844, యదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఓటర్ల జాబితా సవరణ

2లో..



# హుజూర్‌నగర్, కోదాడల అభివృద్ధికి రూ.11 కోట్ల నిధులు

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కృషితో 28 గ్రామపంచాయితీ, 45 అంగన్వాడీ నూతన భవనాలకు నిధులు మంజూరు

2లో...



*హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త*

హుజూర్‌నగర్- కోదాడ నియోజకవర్గాలలో 28 గ్రామ పంచాయితీలకు, 45 అంగన్వాడి నూతన భవనాలకు రూ.11 కోట్లు ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు విడుదలచేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు మంజూ రయ్యాయి. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల కృషితో ఈ నిధులు మంజూరు అయ్యాయి. కోదాడలో 17 గ్రామపంచాయతీలకు, 34 అంగన్వాడి భవనాలకు, అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 11 గ్రామపంచాయితీ భవనాలకు, 11 అంగన్వాడి భవనాల నిర్మాణానికి ఈ నిధులు విడుదల చేశారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రభుత్వ అనుమతి జివోల అనుమతి కాపీలను విడుదల చేశారు. నూతన గ్రామపంచాయితీ భవనాల నిర్మాణంలో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో హుజూర్‌నగర్ మండలంలో గోపాలపురం, కరక్కాయలగూడెంలకు, చింతలపాలెం మండలంలో రేబల్లె, గరిడేపల్లి మండలం

# రేషన్ కార్డుల నిరీక్షణ.... ఇంకెన్నాళ్ళు

- లబ్ధిదారులకు తప్పని అవస్థలు
- సంక్షేమ పథకాలకు కీలకంగా మారిన రేషన్‌కార్డులు

**భువనగిరి, ప్రభాతవార్త :** దశాబ్ధాల తరబడి నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీకు నోచుకోకుండా పోవడంతో లబ్ధిదారులు తీవ్రఅవస్థలకు గురవుతున్నారు. నిలువ నీడ లేని నిరుపేదల దరికి చేరాల్సిన రేషన్‌కార్డులు యేండ్ల తరబడి నుంచి కార్డుల ప్రక్రియ ముందుకు సాగకపోతుండడంతో అనేకమంది లబ్ధిదారులు నిత్యం ప్రభుత్వ కార్యాలయాలల చుట్టూ ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు. పెండ్లి అయ్యి ఇతర గ్రామాలకు కొత్త కోడళ్ళుగా వెళ్ళిన మహిళల రేషన్‌కార్డులను స్వగ్రామంలో కుటుంబసభ్యులకు సమాచారం లేకుండానే తొలగిస్తున్న అధికారులు పెండ్లి అయిన తరువాత అత్తగారింటికి వెళ్ళి రేషన్‌కార్డులకు ధరఖాస్తులు చేసుకున్న వారికి కార్డు మంజూరు చేసే నాధుడే దిక్కుమొక్కు లేకుండా పోయింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో

# గ్రామస్తుల మొర ఆలకించిన కలెక్టర్




- వార్త కథనానికి స్పందించిన కలెక్టర్
- విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం
- వెంటనే విధుల్లోకి హాజరుకావాలని ఆదేశాలు
- కలెక్టర్ స్పందనపట్ల గ్రామస్తుల హర్షం

16లో...

*చింతపల్లి, ప్రభాతవార్త:* చింతపల్లి మండలం తక్కల్లపల్లి ప్రాథమికోన్నత

# బోగస్ ఓట్ల ఏరివేతకు బిఎల్‌వోల సర్వే

మొదటి పేజీ తరువాయి

సవరణ ప్రక్రియ ఈనెల 20న ప్రారంభించారు. అక్టోబర్ 18న ముగియనుంది. ముసాయి దా జాబితా అక్టోబర్ 29న ప్రకటించనున్నారు. అభ్యంతరాలు నవంబర్ 28న స్వీకరించనున్నారు. తుది ఓటర్ల జాబితా జనవరి 6న ప్రకటించేలా ఎన్నికల సంఘము షెడ్యూల్ రూపొందించి విడుదల చేసింది. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటుకు దరఖాస్తులు తహసిల్దార్ కార్యాలయంలో, ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చు. ఫారం-6 తీసుకొని వివరాలు పొందుపరిచి తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించవచ్చు. ఆధార్ కార్డు, ఇంటి అడ్రస్‌ను సూచించే కరెంటు బిల్లు, దరఖాస్తుకు జత చేయాలి. ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగింపుకు ఫారం-7, తప్పు ఒప్పుల సరవణకు ఫారం-8, ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసేందుకు ఫారం-6(బి) ఉపయోగించుకోవాలి. బిఎల్‌ఓల వద్దకు వెళ్లలేని వారు స్వయంగా మొబైల్లో ఓటర్ హెల్త్ లైన్ మొబైల్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ పోర్టల్ ద్వారా ఓటు నమోదు చేసుకొని జాబితాలో పేరు ఉందా లేదా చూసుకోవచ్చు. ఓటరు గుర్తింపు కార్డు కావాలనుకునేవారు ఓటర్లు ఎన్నికల సంఘం వెబ్సైట్ను ఓపెన్ చేయాలి. అందులో ఈఏపిక్ కార్డు డౌన్లోడ్ అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి మొబైల్, ఏపిక్ కార్డు నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గుర్తింపు కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవచ్చు. అనంతరం గుర్తింపు కార్డు డౌన్లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. ముసాయిరా ఓటర్ జాబితా ప్రకటించిన తర్వాత అభ్యంతరాలు సవరణ పరిశీలనకు అవకాశం ఉంది. ఎందుకు గాను అక్టోబర్ 29 నుంచి నవంబర్ 28 వరకు అధికారులు దరఖాస్తు స్వీకరిస్తారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం డిసెంబర్ 24లోపు పరిష్కరిస్తారు. ఇది ఇలా ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. సెప్టెంబర్ 21న వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలు తయారీ, ప్రచురణ నిమిత్తము లాస్ట్ ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. కులాల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలన్నారు. జాబితాలో అందాక రాష్ట్ర బీసీ కమిషన్ బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఆ తర్వాత స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 6న వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాలను ఆయా జిల్లాలో మండల అభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు రూపొందించి గ్రామపంచాయతీలలో ప్రచురిస్తారు. సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఈ డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్లు, మండల అభివృద్ధి అధికారులు, జిల్లా, మండల స్థాయి సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 13 వరకు ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలు ఉంటే జిల్లా పంచాయతీ అధికారులు మండల అభిశృభివృద్ధి అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 19న అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరిస్తారు. సెప్టెంబర్ 21న తుది ఓటర్ల జాబితాలను ప్రచురిస్తారు. ఓటర్ల జాబితా సవరణ, నూతన ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘాలు ప్రక్రియను ప్రారంభించడంతో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ప్రభుత్వము అక్టోబర్, నవంబర్ మాసాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# హుజూర్‌నగర్, కోదాడల అభివృద్ధికి రూ.11 కోట్ల నిధులు

మొదటి పేజీ తరువాయి

వెంకటరామాపురం, అలాగే మఠంపల్లి మండలంలో రఘునాథపాలెం, చెన్నాయిపాలెం, భీల్యానాయక్‌తండా, సుల్తాన్‌పూర్ తండాలకు, మేళ్లచెరువు మండలం కప్పలకుంట తండా, పా లకీడు మండలంలో రాఘవాపురం , చెరువు తండాలకు నూతన గ్రామపంచాయితీ భవనాలకు నిధులు మంజూరు కాగా అలాగే కోదాడ నియోజకవర్గంలో కోదాడ మండలంలో గుడిబండ, కాపుగల్లు, రెడ్లకుంట, తొగర్రాయి, మంగలితండాలకు, మోతె మండలంలో నేరేడు వాయి, నామవరంలకు, అనంతగిరి మండలంలో కొత్తగూడెం, పాలారం, పాలారం తండా, పాతగోల్‌తండా, వసంతపురం, వాయిల సింగా రంలకు, చిలుకూరు మండలంలోని ఆర్లెగూడెం, పోలేనిగూడెం, రామా పురం, నడిగూడెం మండలంలో నడిగూడెం గ్రామపంచాయితీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.



**45 అంగన్వాడీలకు నూతన భవనాలు .........**

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతిరెడ్డిల కృషితో కోదాడ 34, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 11 అంగన్వాడిలకు నూతన భవనాలను నిర్మించేందుకు ఈ రూ.11 కోట్ల నిధులలో మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అందులో భాగంగా కోదాడ మండలంలోని గణపవరం, కాపుగల్లు 1, 2 సెంటర్లకు, కూచిపూడిలకు అలాగే అనంతగిరి మండలంలో అమీనాబాద్, అనంతగిరి, బొజ్జగూడెంతండా, పాలారం, పాలారం తండా, పాతగోల్‌తండా, శాంతినగర్, వాయిల సింగారం, కొత్తగూడెంలకు, మోతె మండలంలో హుస్సేనాబాద్ 1వ సెంటర్, మోతె 2వ సెంటర్, నామవరం 2వ సెంటర్, ఉర్లుగొండ 2వ సెంటర్, అలాగే చిలుకూరు మండలంలో ఆర్లెగూడెం 1, 2 సెంటర్లకు, చిలుకూరు 5వ సెంటర్‌కు, కొండాపురం 1, రామాపురం 1వ సెంటర్‌కు రామచంద్రానగర్ 1వ సెంటర్‌కు, మునగాల మండలంలో నేలమర్రి 2వ సెంటర్, మిట్టగూడెం, నడిగూడెం మండలంలో నడిగూడెం 1, 2, 3 సెంటర్లకు, కాగితరామచం ద్రాపురం, బృందావనపురం, తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం అంగన్వాడి సెంటర్లకు నూతన భవనాల నిర్మాణానికి నిదులు మంజూరు చేశారు. అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గంలో హుజూర్‌నగర్ మండ లంలోని మాచారం, బూరుగడ్డ, కరక్కాయలగూడెంలకు, గరిడేపల్లి మండలం కాల్వపల్లి, చింతలపాలెం మండలంలో అడ్లూరు, దొండపాడు, గుడిమల్కాపురం, నేరేడుచర్ల మండలంలో నేరేడుచర్ల, పాలకీడు మండలంలో జాన్‌పహాడ్, మహంకాళిగూడెం, మఠంపల్లి మండలంలో బక్కమంతులగూడెం అంగన్వాడి సెంటర్లకు నూతన భవనాల నిరా ్మణానికి నిధులు మంజూరు చేశారు.

# గ్రామాలలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి

**- కొండమల్లేపల్లి, చందంపేట మండలాల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

*దేవరకొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త:*

అధికారులు గ్రామాలలో పర్యటించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కొండమల్లేపల్లి, చందంపేట మండలాల అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారితో సమీక్ష





సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించాలన్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని ప్రజలకు సరఫరా చేయాలన్నారు. అధికారులు గ్రామాలలో ఉండే బోర్‌వేల్స్, హ్యాండ్ పంప్స్ పనితీరును పరిశీలించాలన్నారు. పనిచేయని సీజనల్ సరఫరా వ్యాధుల బారిన ప్రజలు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలలో ప్రత్యేక పరిశుద్ధ పనులు చేపట్టి ప్రతిరోజు విధిగా ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అదికారులు పాల్గొన్నారు.

# చోళ మండలం నూతన కార్యలయం ప్రారంభోత్సవం

**- వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందిస్తాం**

**- రీజినల్ బిజినెస్ మేనేజర్ ప్రమోద్**

*కొండమల్లేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*



వినియోగ దారులకు మరింత సేవలు అందించేందుకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల విష్ణుషాపింగ్ మాల్ రెండవ అంతస్తులో గురువారం నూతన కార్యలయం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం చోళ మండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ రీజినల్ బిజినెస్ మేనేజర్ ప్రమోద్ మాట్లాడుతూ నాన్ బ్యాకింగ్ ఫైనాన్స్ కంపెనీ ఇన్వెస్ట్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్ చోళ మండలం ఇన్వెస్మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్(చోళ), 1978 మురుగప్ప గ్రూప్ ఆర్థిక సేవల విభాగంగా స్థాపించబడిందన్నారు. చోళ ఒక పరికరాల ఫైనాన్సింగ్ కంపెనీగా వ్యాపారాన్ని ప్రారంభించి నేడు వాహన ఫైనాన్స్, గృహ రుణాలు, వినియోగదారు చిన్న పరిశ్రమల రుణాలు, రుణాలను అందించే సమగ్ర ఆర్థిక సేవల ప్రదాతగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఆర్‌ఎం నరసింహారెడ్డి, ఏబీఎం రమేష్, ఎఎస్ఎం, ఏఆర్ఎమ్స్, బ్రాంచ్ మేనేజర్ రాచోరి వాసు, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కొత్తగొల్ల నరసింహ, నాగేందర్, రామాంజనేయులు, శ్రీకాంత్, మహేష్, హోమ్ లోన్ హరీష్, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని మాకు పట్టా చేయాలి

*మద్దిరాల, ఆగస్టు 22 ప్రభాతవార్త:*



గత 45 సంవత్సరాల క్రితం రావుల వీరారెడ్డి వద్ద మా తండ్రి కుందూరు అమృత రెడ్డి కొనుగోలు చేసిన భూమిని మాకే పట్టా చేయాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కుంటపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 34లో ఉండబడిన 25గుంటల భూమిని వీరారెడ్డి కుమారుడు నర్సింహా రెడ్డి పట్టా చేయకుండా రోడ్డు విస్తరణలో తీసివేయబడిందని తెలపగా అమృతరెడ్డి కుమారులైన విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు మేము కొనుగోలు చేయక ముందుకు రోడ్డు విస్తరణ జరిగిందని రోడ్డు విస్తరణలో తీసివేయబడిన భూమికి నరసింహారెడ్డి తల్లి సత్యమ్మ రోడ్డు విస్తరణలో పోయిన భూమిక వచ్చిన డబ్బులు తీసుకున్నారని అన్నారు. తహసీల్దార్ అమీన్‌సింగ్‌ను వివరణ కోరగా రికార్డులను పరిశీలించి పక్క రైతుల వాంగ్మూలం తీసుకొని రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.

# రేషన్ కార్డుల నిరీక్షణ ఇంకెన్నాళ్ళు

మొదటి పేజీ తరువాయి

515 రేషన్‌షాపుల ద్వారా సుమారుగా రూ.2,16,000 కార్డుల లబ్ధిదారులకు రేషన్‌బియ్యం పంపిణీ జరుగుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే ఆరు గ్యారెంటీ స్కీముల్లో కీలకంగా రేషన్‌కార్డునే ప్రమాణికంగా తీసుకుంటున్నారు. రేషన్‌కార్డు లేని ఏ ఒక్క లబ్ధిదారుడికి సబ్సిడీ గ్యాస్, ఉచిత విద్యుత్ అందకుండా పోయింది. చివరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పచ్చజెండా ఊపిన రుణమాఫీ పథకంలో మాఫీ ప్రయోజనం పొందాలంటే రేషన్‌కార్డునే కీలకంగా అధికారులు గుర్తించారు. రేషన్‌కార్డు లేని ఏ ఒక్క రైతు కుటుంబానికి రుణమాఫీ జరిగిన పాపాన పోలేదు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రేషన్‌కార్డుల ప్రక్రియకు పాలకులు పచ్చజెండా ఊపకుండా సమస్యను పక్కదారి పట్టించేలా ఎన్నికల హామీల మూటలు గుప్పిస్తున్నారే తప్ప నిలువ నీడ లేని పేదవారి దరికి రేషన్‌కార్డులు చేర్చాలనే ప్రక్రియ ముందుకు కదలకపోతున్న తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. యాదాద్రి జిల్లాలో సుమారు 11 వేల కొత్త రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకోగా యేండ్లు గడిచి పోతున్నా వారికి ప్రయోజనం లేకుండా పోయింది. నిత్యం అనేక సంక్షేమ పథకాలకు కీలకంగా మారిన రేషన్‌కార్డులను ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్ల గడిచిపోతున్నా తెలంగాణ రాష్ట్రం పేరిట కార్డుల ముద్రణ జరగకపోవడం గమనార్హం. చివరకు ఆరోగ్య శ్రీలో అత్యవసర సమయంలో వైద్య సేవలు పొందాలంటే రేషన్‌కార్డే కీలకంగా మారింది. ఇంతటి ప్రతిష్టాత్మకమైన రేషన్‌కార్డులకు తక్షణమే అర్హులైన పేదల దరికి చేర్చి ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ఏ మేరకు ప్రయోజనం కల్పిస్తారో వేచి చూడాల్సిందే.

# బీఆర్ఎస్ ధర్నాలో రాళ్ల వర్షం

-కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకరిపై ఒకరు రాళ్లదాడి
-భయాందోళనలో ప్రయాణికులు
-బస్సులకు తప్పిన ప్రమాదం
-ఇరువర్గాలను చెదర గొట్టిన పోలీసులు



**తిరుమలగిరి ప్రభాతవార్త:** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని చేపట్టిన ధర్నా కార్యక్రమం రాళ్ల వర్షంగా మారింది. ధర్నా చేయడానికి బీఆర్ఎస్ నాయకులు చౌరస్తాలో టెంటు వేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ ధర్నాను జరగకుండా చేయాలని అక్కడికి చేరుకున్నారు. ఇరువర్గాలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రసంగిస్తుండగా ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోలీసులు ఏర్పాటు చేసిన భారీ కేడ్లను తోసుకొని రావడానికి ప్రయత్నించడంతో నాగారం సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నిలిపివేశారు. దీంతో బీఆర్ఎస్ శిబిరంవైపు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ళు, కోడిగుడ్లు, టమాటాలు, బాణాసంచా బాంబులు వేయడంతో ఒక్కసారిగా భయానక వాతావరణం ఏర్పడింది. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని అక్కడ బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు భయాందోళనలతో పరుగులు తీశారు. హైదరాబాదు నుండి తొర్రూరుకు వెళ్తున్న రెండు బస్సులకు రాళ్ల రువ్వుకున్న సమయంలో ప్రమాదం తప్పింది. నాగారం సీఐ రఘువీర్ రెడ్డి తిరుమలగిరి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ఆందోళనకారులను అడ్డుకొని బస్సులకు ప్రమాదం జరగకుండా అక్కడి నుండి పంపిణీ చేశారు. ఇరు వర్గాల నినాదాలు ఘర్షణలు తోపులాట, బాణాసంచాలు, కోడుగుడ్డు, రాళ్ల వేసుకోవడంతో ఆ ప్రాంతమంతా రసభూమిగా మారి ఏ క్షణం ఏం జరుగుతుందని అక్కడి ప్రయాణికులు, ప్రజలు భయాందోళన చెందారు. కాంగ్రెస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ కార్యకర్తలు రాళ్ళు, కోడిగుడ్లు రువ్వు కోవడంతో పోలీసులు బీఆర్ఎస్ వారిని అక్కడి నుండి పంపించేశారు. సూర్యాపేట డీఎస్పీ రవి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు రుణమాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఏదేమైనా పోలీసుల సమన్వయంతో ఏలాంటి నష్టం జరగకుండా చేశారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*చందంపేట,22ఆగష్టు,ప్రభాతవార్త:*



చందంపేట మండలంలోని గుంటిపల్లి గేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. చందంపేట ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా ,మాడుగుల మండలం, ఆర్కేపల్లి గ్రామానికి చెందిన జాటావత్ మధు (21) అనే యువకుడు బుధవారం రోజు అక్క తీజ్ పండుగ సందర్భంగా పోలియనాయక్ తండాకు వచ్చి పండుగ ముగించుకుని అదేరోజు రాత్రి కుటుంబ సభ్యులతో చిన్న గొడవ కావడంతో తిరిగి తన సొంత గ్రామానికి అన్నతో కలిసి ఆటోలో వెళ్లామనుకున్నాడు. అన్న రాకపోవడంతో నడుచుకుంటూ వెళుతుండగా, గుంటిపల్లి గేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనంఢీ కొట్టడంతో మధు మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

*చింతపల్లి,22ఆగష్టు,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో హైవేపై గల బస్‌స్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో హైవే రోడ్డు వెంట గల బస్‌స్టాండ్‌లో సుమారు 65 -70 సంవత్సరాల వయసు కలిగిన గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. గత పది రోజుల నుండి భిక్షాటన చేస్తూ అనారోగ్యంతో బస్‌షెల్టర్‌లో మరణించినట్లు తెలిపారు. పోలేపల్లి రాంనగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని వివరాలు తెలిసినవారు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

### 73వ పుస్తే మట్టెలు అందజేత

**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:** మండలంలోని మోహన్‌రావుపేట గ్రామ ఆర్ఎంపీ వైద్యుడు మాడిశెట్టి ప్రభాకర్ గీత దంపతులు కోరుట్ల అల్లమయ్య గుట్టకు చెందిన పోందుర్తి మధు మాధవిల కుమార్తె సాయి అక్షిత వివాహానికి ప్రభాకర్ గీత దంపతులు తమ వంతు సహాయంగా 73వ పుస్తే మట్టెలు, పట్టుచీరను కానుకగా అందజేశారు.

## ఆర్డీఓ కార్యాలయం ముందు భూ నిర్వాసితుల ధర్నా



*చౌటుప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త*

రీజినల్ రింగ్ రోడ్డు సరి గ్గల్ నిర్మాణం కోసం చౌటుప్పల్ మున్సిపాలిటీలో చేపడుతున్న భూ సేకరణలో వలిగొండ రోడ్డులో గల హెచ్ఎండిఎ వెంచర్‌లోని ప్లాట్లు దెబ్బ తింటున్నాయని, గత భూ సేకరణలో ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారమే భూ సేకరణ చేపట్టాలని కోరుతూ వెంచర్‌లో ప్లాట్లు కొల్పోతున్న పలువురు బాధితులు గురువారం రెవిన్యూ డివిజనల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో భూ సేకరణ విషయంలో తమకు ఎలాంటి ముందస్తు సమాచారం తెలుపకుండా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించి సర్వే చేశారన్నారు. ఈ సర్వేలో పెట్టిన హద్దులతో తమ ప్లాట్లు కోల్పోతున్నామని, తమ ప్లాట్ల మీదుగా వెళ్తున్న ట్రిపుల్ ఆర్ మార్కింగ్‌ను జంక్షన్ వద్ద మాత్రమే తూర్పు వైపు ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు 30 మీటర్లు జరిపితే తమకు నష్టం ఉండదని, చిన్నపాటి మార్పులు చేసి తమను ఆదుకోవాలని ఆర్డీఓకు విన్నవించారు. తాము మొదట పెట్టిన గుర్తుల ఆధారంగా పూర్తి రక్షణ కలిగి, అన్ని రకాలుగా అనుమతులు పొందిన వెంచర్ అనుకొని ప్లాట్లను కొనుగోలు చేశామని, తీరా ట్రిపుల్ ఆర్ రోడ్డు భూ సేకరణలో తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. హెచ్ఎండిఏ వెంచర్‌ను ఎంచుకుని ప్లాట్లను రూ.20 వేలకు గజం చొప్పున కొనుగోలు చేశామని, ప్రస్తుతం మార్కెట్ విలువ 2 వేలకు గజం ఉందని, తమకు వెంచర్‌లోకి ట్రిపుల్ ఆర్ జంక్షన్ రాకుండా తూర్పు భాగంలో ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు మళ్లించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తోర్పునూరి రమేష్‌గౌడ్, సందగళ్ల మల్లేశంగౌడ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి తదితరులున్నారు.

## కొండమడుగు దేవస్థాన కమిటీ చైర్మన్‌గా బాలరాజు

*బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానక కమిటీ నూతన అధ్యక్షునిగా గాండ్ల బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేవస్థాన కమిటీ ప్రతినిధులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యక్షులుగా మంద శ్రీశైలం, కుతాడి యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఉప్పల కృష్ణమాచారి, కోశాధికారిగా ఆడెపు ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా కడెం శ్రీకాంత్, అల్లాదుర్గం రాజశేఖర్, సంయుక్త కార్యదర్శులుగా కుర్మిండ్ల భానుచందర్, గొరిగె వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా ఎరుకల లక్ష్మీ, కనకబోయిన శివలక్ష్మీ, చంద్రగోని ఇంద్రమ్మ, ఎరుకల బాలరాజు, వట్నాల వెంకటేశం, రామిడి మాధవరెడ్డి, రాగుల మహేష్, బత్తుల ప్రభాకర్, కొండోజు శ్రీకాంత్‌చారి, బర్మ నరేష్, సంకూరి అనిల్ తదితరులు ఎన్నికయ్యారు. సమావేశంలో మాజీ సర్పంచ కడెం లతా రాజేష్‌బాబు, మాజీ మండల వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి మాజీ ఉప సర్పంచ రంగా కృష్ణవేణి గోపాల్‌గౌడ్, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, గ్రామ పెద్దలు ఎరుకల భిక్షపతిగౌడ్, మాజీ సర్పంచు శివగళ్ల ఇస్తారి, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్‌గౌడ్, ఆరుమూళ్ల జహంగీర్, బత్తుల శ్రీనివాస్‌గౌడ్, పంజాల ఆంజనేయులుగౌడ్, పెంటబోయిన రాము, అరిగె వెంకటేశం, చెరుకు భాస్కర్, గాండ్ల రవి, మిర్యాల మైసయ్య, కడెం సాయి ప్రసాద్ తదితరులున్నారు.



## రుణమాఫీ పేరుతో అన్నదాతలకు టోపీ

: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి

*బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త*

రుణమాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం టోపీ పెట్టిందని, రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగే వరకు పోరాటం చేస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన రోజే రూ.2 లక్షలు మాఫీ చేస్తామని చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారని, ఇప్పటికి రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగదన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, నాయకులు కొంతం లింగయ్యగౌడ్, గోరుగంటి బాలచందర్, మంచాల రవికుమార్, తంతరపల్లి అంజయ్య, సోము రమేష్, సంకూరి నాగరాజు, గుంటుపల్లి లక్ష్మీనారాయణ, సుధాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జాన మల్లేశం, కొలను దేవేందర్‌రెడ్డి, జక్కి నగేష్, కొంతం భాస్కర్, శేఖర్‌రెడ్డి, శెట్టి నరేష్, గోళి సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్ తదితరులున్నారు.



# గ్రామపంచాయతీలు,అంగన్వాడీలకు మహర్దశ

**-కోదాడ నియోజకవర్గంలో 17 గ్రామ పంచాయతీ భవనాలు, 34 అంగన్వాడీ భవనాలు మంజూరు**




*కోదాడ ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలలో గ్రామ పంచాయతీలకు, అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో సిబ్బంది, ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవతో నియోజకవర్గంలో 17 గ్రామపంచాయతీ భవనాలకు, 34 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో గ్రామపంచామయతీ భవనం నిర్మాణానికి రూ.20లక్షలు, అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షలు చొప్పున నిధులు కేటాయించారు.

**-కోదాడ నియోజకవర్గంలో**

అనంతగిరి మండలంలో కొత్తగూడెం, పాలారం తండా, పాలారం, పాత గోల్ తండా, వసంతాపురం, వాయిల సింగారం, చిలుకూరు మండలంలో ఆర్లె గూడెం, పోలేని గూడెం, రామాపురం, కోదాడ మండలంలో గుడిబండ, కాపుగల్లు, రెడ్ల కుంట, తొగర్రాయి, మంగలి తండా, మోతె మండలంలో నేరేడువాయి, నామవరం, నడిగూడెం మండలంలో నడిగూడెంలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. అదేవిధంగా అనంతగిరి మండలంలో అమీనాబాద్, అనంతగిరి, బొజ్జ గూడెం తండా, పాలారం తండా, పాలారం, పాత గోల్ తండా, శాంతినగర్, వాయిల సింగారం, కొత్తగూడెం, చిలుకూరు మండలంలో ఆర్లగూడెం 1వ సెంటర్, ఆర్లెగూడెం 2వ సెంటర్, చిలుకూరు 5వ సెంటర్, కొండాపురం 1వ సెంటర్, రామాపురం 1వ సెంటర్, రామాపురం 2వ సెంటర్, రామచంద్ర నగర్ 1వ సెంటర్, కోదాడ మండలంలో గణపవరం, కాపుగల్లు 1వ సెంటర్, కాపగల్లు 2వ సెంటర్, కూచిపూడి, మోతె మండలంలో హుస్సేనాబాద్ 1వ సెంటర్, మోతె 2వ సెంటర్, నామవరం 2వ సెంటర్, ఉర్లుగొండ 2వ సెంటర్, మునగాల మండలంలో నేలమర్రి 2వ సెంటర్, మిట్టగూడెం, నడిగూడెం మండలంలో నడిగూడెం 1వ సెంటర్, నడిగూడెం 2వ సెంటర్, నడిగూడెం 3వ సెంటర్, కాగిత రామచంద్రపురం, బృందావనపురం, తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం సెంటర్లకు భవనాలు మంజూరయ్యాయి.

## ధరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం,ఆగష్టు22, ప్రభాతవార్త :*

జిల్లాలో 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ అర్హతకు నిర్వహించే పరీక్షకు సంబంధించి సెప్టెంబర్ 11లోపు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యశాఖాధికారి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఈ నవంబర్ 24న నిర్వహించే పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్

**-రైతులందరికీ రుణమాఫీ అయ్యేంతవరకు పోరాటాలు చేస్తాం**

**-మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ ప్రభాతవార్త:** రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని కోదాడ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలతో ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవోకు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అందజేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాలను అందజేశారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే రైతుల పక్షాన బిఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, రైతు సంఘాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం

*కోదాడ ప్రభాతవార్త:*

నేడు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిఐ శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నాటు సారాయి కేసుల్లో పట్టుబడి, సీజ్ చేసిన 4 ద్విచక్ర వాహనాలను స్థానిక ఎక్సైజ్ స్టేషన్ నందు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునేవారు శుక్రవారం ఉదయం 9 గంటలకు స్టేషన్ నందు ముందుగా ధరావతు చెల్లించాలన్నారు.

## డాక్టరేట్ పట్టాను అందుకున్న వీరన్న

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని విజయ రాహపురానికి చెందిన కత్తి వీరన్న డాక్టర్‌రేట్ పట్టాపొందడం జరిగింది. వివరాల్లోకి వెళితే విద్య అందుకోలేని సామాజిక వర్గం అని ముద్ర వేయబడిన కులం నుంచి నేడు అత్యున్నత స్థాయి పీహెడ్డీ పూర్తి చేసి నేడు ఉస్మానియా యూనివర్సిటీ జాగ్రఫీ శాఖ నుంచి ప్రొఫెసర్ లక్ష్మయ్య గైడెన్స్‌లో(అప్లికేషన్ ఆఫ్ జిఐఎస్ అర్బన్ ల్యాండ్ యూజ్ చేంజెస్ ఇన్ సూర్యాపేట మున్సిపల్ ఏరియా నల్గొండ డిస్ట్రిక్ట్ తెలంగాణ ఇండియా) డాక్టరేట్ పట్టాను కత్తి వీరన్న అందుకోవడం జరిగింది. తనకు సహకరించిన వారికి ఈ సందర్భంగా వీరన్న కృతజ్ఞతలు తెలిపారు.

## పశువుల గణన

*నడిగూడెం,ఆగష్టు22, ప్రభాతవార్త :*

వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. పశువులకు కూడా వ్యాధులు సోకే అవకాశం ఉంది. సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, సెప్టెంబర్ మొదటి వారం నుంచి డిశంబర్ నెలాఖరి వరకు పశువులగణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారులు తెలిపారు. పశువులకు అన్ని రకాల మందులు, పశువైద్యశాలల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. పశువులకు పచ్చిమేత కోసం సబ్సీడీపై జొన్నలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారులు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కను నాటాలి

*మునగాల ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తహసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ గురువారం నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా బరకత్ గూడెంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ గ్రామంలో అమ్మ పేరు మీదుగా బాధ్యతగా మొక్కని నాటాలని సూచించారు. నాటిన మొక్కను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజా మాధురి, గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## మొక్కలను సంరక్షించాలి

*నడిగూడెం,ఆగష్టు22, ప్రభాతవార్త :*



స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గురువారం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మొక్కల ఫోర్ మదర్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఎంపీడీవో సయ్యద్ఇమామ్ వైద్యసిబ్బంది మొక్కలను నాటారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో మొక్కలునాడుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.విద్యాసాగర్, శృతి వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

*నడిగూడెం,ఆగష్టు22, ప్రభాతవార్త :*



సీజనల్ వ్యాధులు గ్రామాలలో ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో సయ్యద్ఇమామ్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం నివారణ చర్యలను చేపట్టాలన్నారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఉపాధి హామీ కూలీలను చెల్లించాల్సిన వేతనాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీవో విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంతాపం

*నడిగూడెం,ఆగష్టు22, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యురాలు ఫ్యామిలీ పెన్షనర్ గునుగుంట్ల పుష్పవతి మృతిపట్ల ఆ సంఘం నాయకులు గురువారం సంతాపం ప్రకటించారు. మృతురాలి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎం.డీ.ఖలీల్అహ్మద్, నాయకులు అప్పారెడ్డి, వెంకటేశ్వరరావు, స్వరాజ్యం, అంజయ్య, ఇబ్రహీం, రాంపల్లి వెంకటేశ్వర్లు, బాలాజీ, అనంతరాములు, రాములు, తదితరులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

## గుండ్రాంపల్లిలో ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపించాలని మంత్రికి వినతి

*చిట్యాల రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పల్లె వెలుగు బస్సులను ఆపినట్లుగానే నల్లగొండ వైపు నుండి హైదరాబాద్ వైపు అదేవిధంగా హైదరాబాద్ నుండి నల్లగొండ వైపు వెళ్ళే అన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపేందుకు అనుమతి ఇప్పించాలని ఆగ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరక్టర్ దోర్నాల రామచంద్రయ్య గురువారం తెలంగాణ రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారాలు, ప్రజలు వివిధ పనుల నిమిత్తం వందలాది మంది నల్లగొండ, హైదరాబాద్‌కు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ఆయా ప్రాంతాల నుండి గ్రామం మీదుగా వెళ్ళే ఎక్స్‌ప్రెస్ బస్సులు తమ గ్రామంలో ఆపకపోవడంతో సకాలంలో



ఆర్డినరీ బస్సులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించాలని ఆయన మంత్రిని కోరారు. వెంటనే స్పందించి మంత్రి నల్లగొండ డిపో రీజినల్ మేనేజర్‌కు విషయాన్ని తెలిపి గుండ్రాంపల్లి గ్రామ ప్రజల అభ్యర్థను వీలైనంత వరకు త్వరగా పరిశీలించి ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.




## బొల్లేపల్లిలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

*కట్టంగూర్,ఆగస్టు 22,ప్రభాతవార్త*



మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో గురువారం శ్రీకనకదుర్గ మాత విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ, రామలింగేశ్వరస్వామి ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్య క్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈసందర్భంగా పెద్దఎత్తున గ్రామ స్తులు, భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది యాదగిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి సాగర్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, గోశిక అంజన్ కుమార్, పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.



## కిశోర బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**సిడిపివో లావణ్య కుమారి**



**చిట్యాల రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కిశోర బాలికలు ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిడిపివో లావణ్య కుమారి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటిబచావో బేటి పడావో కార్యక్రమం రక్తహీనత, పోషకాహారం, మెడిటేషన్, మాదకద్రవ్యాల నివారణ వంటి అంశాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలన్నారు. అత్యధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని ఆకుకూరలు, పండ్లు పాలు, పీచు పదార్థాలు, ఐరన్ సంబంధిత ఆహార పదార్థాలు ఎక్కువ తీసుకోవాలని వివరించారు. హిమోగ్లోబిన్ శాతం 12నుండి 14 శాతం వరకు ఉండాలని, రక్తహీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు. పోషకాహార లోపానికి గురికాకుండా ఉండాలన్నారు.బాలికలు అన్ని రంగాల్లో అగ్రస్థానం పొందాలని, సత్ప్రవర్తనతో చదువు పట్ల శ్రద్ధ చూపుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. గంజాయి వినియోగం, అనర్థాలను తెలిపి, మత్తులో పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, శ్రద్ధగా చదివి కన్నవారికి మంచిపేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, అంగన్వాడీ టీచర్లు మండలోజు లక్ష్మమ్మ, రాచకొండ కళమ్మ, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాసచారి కుటుంబానికి మాజీ జడ్పీటిసి మాద ఆర్థిక సహాయం

*కట్టంగూర్, ఆగస్టు 22,ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన నాగోజు శ్రీనివాసచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆకుటుంబాన్ని మాజీ జడ్పీటిసి మాద యాదగిరి పరామర్శించి రూ.13వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈసందర్భంగా శ్రీనివాస చారి కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు మిట్టపల్లి శివశంకర్, గోశిక అంజన్‌కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్,నిమ్మల సత్యనారాయణ, బుచ్చాల వెంకన్నగౌడ్, చెరుకు సైదులు, పోగుల చంద్రయ్య,ఐతగోని సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : సింగిల్‌విండో చైర్మన్ చింతల

*చౌటుప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త*



గత ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా నేటికీ రుణమాఫీపై చేయకుండా రైతులను నిలువున మోసం చేస్తుందని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రూ.2 లక్షల వరకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్డిఓ కార్యాలయం



ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం ఆర్డిఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం మురళీధర్‌రెడ్డి, సుర్వి యాదయ్య, బాలరాజు, తాడూరి పరమేష్, చిన్నం బాలరాజు, నర్సింహా, వాకిటి భూపాల్‌రెడ్డి, బోరెం శేఖర్‌రెడ్డి, ఊడుగు మల్లేశంగౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, యాదయ్య, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆకాష్‌రెడ్డి, శాగ మల్లారెడ్డి, పక్కీరు వెంకట్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డు సభ్యులు, రైతులు తదితరులున్నారు.

## బాలురకు స్పాట్ కౌన్సిలింగ్

**నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త** మండలంలోని చెర్వుగట్టులో నిర్వహిస్తున్న నకిరేకల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాల/కళాశాలలో ఇంటర్ మోదటి సం॥ ఎంపిసి విభాగంలో ఉన్న 40 సీట్లకు గాను ఈ నెల 24 స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్షులైన విద్యార్థులు చెర్వుగట్టులో ఉన్న కళాశాలలో సంబంధిత ధృవపత్రాలతో సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7995010663, 7799573366 నంబర్లపై సంప్రదించాలని కోరారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న డిమాండ్ చేశారు.గురువారం ఈ నెల 21న ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు తమ సమస్యలను పరిష్కరించాలని, మధ్యాహ్న భక్షజన పథకాన్ని హరేరామ



హరేకృష్ణ సంస్థకు అప్పగించడం విరమించుకోవడం వంటి వాటిపై దృష్టి సారించాలని కోరారు.కనీస వేతనాలు , సకాలంలో బిల్లులు చెల్లిస్తే ఇప్పుడు సేవలందిస్తున్న ఏజెన్సీల వారే మంచి పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేయగలరని అన్నారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు చింత సంగీత, బత్తిని సుజాత, కొప్పు అండాలు, కల్లూరి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కోసం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**చండూరు,22ఆగష్టు,ప్రభాతవార్త:**

ఎలాంటి షరతులు విధించకుండా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ వెంటనే చేయాలని ,ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వాలని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వకుండా అడ్డుకుంటామని మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతు కొరకు, రైతు రుణమాఫీ కోసం మేము పోరాడుతుంటే ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే మాత్రం మంత్రి పదవి కోసం పోరాడుతున్నాడన్నారు.స్థానిక ఎమ్మెల్యే కాంట్రాక్టులు,పదవులకోసం తప్ప ఈ ప్రాంతం సమస్యలు ఆయన పట్టించుకోవడం లేదన్నారు. అనవసరమైన ఆంక్షలతో రైతులకు రుణమాఫీ చేయకుండా రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని,షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని లేకుంటే కాంగ్రెస్ నాయకులను ఊర్లోకి రానివ్వమని ,ప్రాణం ఉన్నంతవరకు ఈ ప్రాంతం కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు



పాటల వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న,పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సతీష్, గుర్రం వెంకట్‌రెడ్డి, మునగాల నారాయణరావు, బొడ్డు సతీష్, మునుగోడు, నాంపల్లి, మర్రిగూడెం,గట్టుప్పల్ మండలాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసింది

- ఏ ఊరికెళ్ళిన మాఫీ జరిగిన రైతులు **40**శాతం నుంచి **50**శాతం లోపే
- రేషన్ కార్డు లేకున్నా,ఉన్నా రూ.**2**లక్షలకు మించిన వారికి మాఫీ కాలేదు
- నిబంధనల పేరిట మాఫీ పైసలు ఎగ్గొట్టిన సర్కారు
- చెప్పేది కొండంత చేసింది గోరంత మాత్రమే
- **100**శాతం రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలి
- రైతులు రుణమాఫీ కోసం అధికారులు చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నారు.
- రూ.**2**లక్షల పైన ఉన్న రుణం చెల్లిస్తే మాఫీ అయితదా లేదా అనే గ్యారెంటీ అన్నదాతల్లో ఆందోళన కలిగిస్తుంది
- రైతులందరికి వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి, లేకుంటే ప్రభుత్వంపై పోరాటం ఆగదు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రుణమాఫీ చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మండిపడ్డారు. గురువారం పట్టణంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు అందరికీ రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు రకరకాల కారణాలు చెప్తున్నారని పేర్కొన్నారు. రేషన్‌కార్డు ఖచ్చితంగా ఉండాలి. రైతు కుటుంబ రుణం రూ. 2లక్షల లోపు ఉండాలి అలా ఉన్నవారికే రుణమాఫీ అవుతుందని కార్డు లేకున్నా, ఉన్న లోను రూ. 2లక్షలకు ఒక్క రూపాయి ఎక్కువ ఉన్న రుణమాఫీ కావడం లేదని తెలిపారు. అన్ని అర్హతలు ఉన్నా కొందరు రైతులకు రుణమాఫీ కావడం లేదని దీంతో అన్నదాతలు అయోమయంలో పడుతున్నారని ఆరోపించారు.దేవరకొండ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళిన రుణమాఫీ అయినోళ్ళు 40శాతం మంది కూడా లేకపోవడం బాధాకరమన్నారు. కొన్ని గ్రామాలలో 20శాతం నుంచి 30శాతం మందికి రుణమాఫీ అయిందని అన్నారు. రైతులు రుణమాఫీ కోసంఅధికారుల చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అమలు చేసే ముందు రేషన్‌కార్డు అవసరం ఉంటుందని తెలుసు కనుక ముందుగానే ప్రజలకు రేషన్‌కార్డు ఇచ్చి పథకాలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని ఈసందర్భంగా కోరారు. రూ.2లక్షల పైన ఉన్న డబ్బులు ఇప్పుడు రైతులను కట్టమని చెబుతున్నారు. కానీ కట్టిన తర్వాత మాఫీ అయితదా లేదా అనే గ్యారెంటీ రైతుల్లో ఆందోళన కనిపించడం బాధాకరమైన విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 49వేల 500కోట్ల రుణాలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని క్యాబినెట్‌లో రూ. 31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారని తెలిపారు. అయితే ఇప్పటి వరకు రూ.17వేల 933కోట్లు విడుదల చేసినట్లు చెబుతున్న ప్రభుత్వం రైతులఖాతాల్లో మాత్రం రూ. 7500 కోట్లు మాత్రమే జమ చేసిందన్నారు. అంతేకాకుండా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క రూ. 31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం 7500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పూటకో మాట చెబుతూ రైతులను మోసంచేస్తున్నారని రవీంద్ర నాయక్ ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్‌చేస్తూ అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, పిఏసిఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాధవరంశ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షులు వెలుగురి వల్లపురెడ్డి, రాజినేని వెంకటేశ్వర్‌రావు, రామావతు దసురు, ముక్కమల్ల బాలయ్య, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్ధన్‌రావు, మునగాల అంజిరెడ్డి, అరెకంటి రాములు, బొడ్డుపల్లి కృష్ణ,తులసిరామ్, శ్రీను, రమావత్ రమేష్‌నాయక్, బాలు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే సాయి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**చింతపల్లి,22ఆగష్టు,ప్రభాతవార్త:**

చింతపల్లి శ్రీ సాయి సన్నిధిలో లోక కళ్యాణార్థమై పరమ పవిత్రమైన శ్రావణ మాసంలో శుక్రవారం శ్రావణ గౌరీ లక్ష్మి, లక్ష గాజుల పూజ,గోపూజ, సామూహిక కుంకుమార్చన మహోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించబడతాయని ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ గుప్తా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చామేండేశ్వరి గురు దత్తపీఠం నిర్వాహకులు కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ ,శివకుమార్‌ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. పూజా కార్యక్రమాలు వేద బ్రాహ్మణోత్తములచే మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతి అమ్మవార్లకు విశేష అభిషేకములు, లలిత సహస్రనామ పారాయణములు, వెయ్యి తామర పువ్వులచే నిర్వహించడతాయని తెలిపారు.మహాలక్ష్మిదేవికి సహస్రనామ కల్వ పుష్పార్చన అత్యంత వైభవోపేతంగా జరగబడుతుందని ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి మహత్తరమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసి



తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ మహాలక్ష్మి మహాకాళి ,మహా సరస్వతి అమ్మవారి ఆశిస్సులు పొందాలని అన్నారు.

## మునుగోడు వార్త

# గంజాయిపై అవగాహన సదస్సు

**చండూరు,22ఆగష్టు,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలోగల సన్‌షైన్ పాఠశాలలో గురువారం చండూరు సిఐ వెంకటయ్య ఆధ్వర్యంలో గంజాయిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులు చదువుతోపాటు సృజనాత్మక నైపుణ్యాన్ని పెంచుకోవాలని , నిత్య జీవితంలో అవసరమయ్యే మెలకులవను నేర్చుకోవాలన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని అన్నారు.ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్.వెంకన్న, పాల్గొన్నారు.

# వనమహోత్సవం

**చండూరు,22ఆగష్టు,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కొండాపురం గ్రామంలోని ఎంపియుపిఎస్‌లో గురువారం వనమహోత్సవంలో భాగంగా నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరుమీద అనే నినాదంతో డంప్ యార్డ్ పరిసరాలో యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు ,ఎస్ఏ సోషల్ స్టడీస్, గ్రామ కార్యదర్శి పి.పాండురంగం,ఆశావర్కర్స్,అంగన్వాడీ టీచర్స్,గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో మొక్కలు నాటారు.

# కొనసాగుతున్న సిపిఐ ఎం రిలే నిరాహార దీక్షలు

**మర్రిగూడ,22ఆగష్టు,ప్రభాతవార్త:** డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ఆమోదించి పనులు పూర్తి చేయడానికి పర్యావరణ అటవి శాఖ అనుమతులు ఇవ్వాలని మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయం ముందుక రెండో గురువారం రిలే నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో దుర్భిక్షానికి గురయ్యే మునుగోడు ,దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందివ్వడంలో పాలక పార్టీలు తీవ్ర నిర్లక్ష్యం చేశాయన్నారు.ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో అనారోగ్య పాలవుతున్నారని, సాగు నీరు లేక భూములు బీడుగా మారి వలసలు పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.తక్షణమే పర్యావరణ అనుమతులు,డిపిఆర్‌ను ఆమోదించి పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, నీలకంఘం యాదయ్య, చేపూరి రాంబాబు,లపంగి పాపమ్మ, వెంకటమ్మ, లబ్బంగి అశోక్,గడగొట్టి వెంకటేష్, పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం సరికాదు

- పదేళ్ళు చేయని బిఆర్ఎస్ నాయకులు నేడు ధర్నాలు చేయడం విడ్డూరం
- కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్



**చిట్యాల రూరల్, ఆగష్టు 22, ప్రభాతవార్త:** రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని, ఎనిమిది నెలల ప్రజాపాలనలో ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేక బిఆర్ఎస్ దొంగ ధర్నాలు చేస్తుందని, ప్రజలెవరూ మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. 2019 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు ఐదేళ్ళల్లో రైతులు తీసుకున్న రుణం మాఫీ చేస్తామని ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో సమస్య తలెత్తిందని ఆరోపించారు. తమ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుండటంతో బిఆర్ఎస్ నేతలు రుణమాఫీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అర్హులైన రైతులకు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని చెప్పారు. పదేళ్ళుగా అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేని వారు అధికారం కోల్పోయిన తరువాత రైతులను ఆందోళనకు గురిచేసి లబ్ది పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి మొత్తం మూడు విడతల్లో ప్రభుత్వం రుణమాఫీ చేసిందని తెలిపారు. ఆధార్లో తప్పు...సాంకేతిక సమస్యల కారణంగా కొందరికి రుణమాఫీ కాలేదని అటువంటి రైతుల నుండి ఫిర్యాదు తీసుకొని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. త్వరలోనే రైతులందరికి కూడా రుణమాఫీ కోసం ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రహదారిపై పిల్లర్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

*చిట్యాల, ఆగష్టు 22, ప్రభాతవార్త:*

చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించే బ్రిడ్జిని మట్టితో కాకుండా సిమెంట్ పిల్లర్లతో నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం లో ఆయన మాట్లాడారు. బ్రిడ్జినిర్మాణం కోసం నిధులు కేటా యించి, పనులు ప్రారంభించడం సంతోషకరమైన విషయం అయినప్పటికి పిల్లర్లతో నిర్మించకపోటం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు మాట్లాడుతూ ఈ విషయం గురించి రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, యంపి కిరణ్‌కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలను అఖిల పక్ష నాయకులు బృందం ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. సిపిఎం




జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను, జిట్ట సరోజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఉమాశంకర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కోనేటి ఎల్లయ్య, బిజెపి జిల్లా నాయకులు మాస శ్రీను, కూరెళ్ళ శ్రీను, సిపిఐ మండల నాయకులు బొలుగూరి లింగయ్య, బియస్పీ నాయకులు గ్యార మారయ్య, అవిరెండి శ్రీకాంత్, మెట్టు నర్సింహ, బోడ శ్రీను, చంద్రగిరి రవి, దుర్గేష్, మహేష్, కిరణ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ

*కేతేపల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త:*



రుణమాఫీ 2024లో భాగంగా ఇప్పటి వరకు మూడు విడతలో రెండు లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయటం జరిగింది. కొన్ని సాంకేతిక కారణాల వలన అనగా ఆధార్‌లోని పేరు మరియు బ్యాంకు ఖాతాలోని పేరు తేడా ఉండటం, పట్టాదార్ పాసుబుక్ లేకపోవటం, నో డేటా ఫౌండ్, కుటుంబ సభ్యుల నిర్ధారణ కావలసి ఉన్నదనే కారణాలతో కొందరికి



రుణమాఫీ కాలేదు. వీటి పరిష్కారానికి మండలంలో ఫిర్యాదుల స్వీకరణకు మండల స్థాయి నోడల్ అధికారిగా మండల వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం నియమించటం జరిగింది. కావున ప్రతి రోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు మండల కేంద్రములో ఉన్న వ్యవసాయ కార్యాలయము నందు రైతు సోదరులు తమయొక్క ఫిర్యాదులు ఇవ్వగలరని తెలిపారు. రైతు సోదరులు రుణమాఫీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని వ్యవసాయశాఖ తరపున తెలియజేశారు. ఈ వానాకాలానికి సరిపోను యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలు పిఏసిఎస్, ఏఆర్ఎస్‌కె, ఎన్‌డిసిఎంఎస్ మరియు అన్ని ప్రైవేట్ ఎరువుల దుకాణాలలో అందుబాటులో ఉన్నాయి. కావున రైతులు గమనించగలరని ఏంఏఓ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

*చిట్యాల రూరల్, ఆగష్టు 22, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని పదో వార్డుకి చెందిన మేడి ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం ఆగ్రామం లోని మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ ఆపార్టీ నాయకులతో కలిసి ముత్తమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ అధ్యక్షుడు చీమల వీరేశం, నాయకులు మదార్, మల్లేష్, అరూరి నర్సింహ, కాటం సత్తయ్య, గోలి మహేష్, అంశల శ్రవణ్, మంకాల నరేందర్, చింతకింది వెంకటేష్, మేడి యాదయ్య, కోరగోని చెన్నయ్య, మంకాల శ్రీను, మహేష్, పంది భాస్కర్, జనగాం యాదయ్య, మేడి నర్సింహ, గోలి నరేష్, దేశబోయిన లింగస్వామి, అరూరి శివ, బైకాని స్వామి అన్నారు.



## మున్సిపల్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

*రాయికల్, ప్రభాతవార్త*

రోడ్లు ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వారి వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యం లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ బస్టాండ్ నుండి గాంధీ చౌరస్తా వరకు రోడ్డు మీదకు వచ్చి వ్యాపారం చేస్తున్న వారి సైన్‌బోర్డులను, షెడ్‌లను, తోపుడు బండ్లను తొలగించారు.




## ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల, ఆగష్టు 22, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డుకు చెందిన బెల్లపు ప్రవీణన అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక వార్డు కౌన్సిలర్ చిట్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య యాదవ్, ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, ఏసురత్నం, నారాయణ తదితరులు ఉన్నారు.

## గుత్తా అమిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*చిట్యాల రూరల్, ఆగష్టు 22, ప్రభాతవార్త:*



తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ (టిజిడిడిసిఎఫ్) సంస్థ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన గుత్తా అమిత్‌రెడ్డిని గురువారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు పల్లపు బుద్ధుడు, జిల్లా నాయకులు కోనేటి యాదగిరి, మాజీ ఎంపిటిసి సభ్యుడు పోలగోని స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, నాయకులు పట్ల జనార్ధన్, జన్నపాల శ్రీను, పాకల దినేష్, బొడ్డు శ్రీను తదితరులు ఉన్నారు.

## విధుల నిర్వహణతోనే గౌరవం

**చిట్యాల రూరల్, ఆగష్టు 22, ప్రభాతవార్త:** ఉద్యోగులకు తమ విధుల నిర్వహణతోనే ప్రజల్లో గౌరవం దక్కుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా గత కొన్నేళ్ళుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్ళిన వికాస్‌ను స్థానిక రైతువేదికలో గురువారం ఆగ్రామానికి చెందిన పలువురు నాయకులు, రైతులు శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం నూతనంగా విధుల్లో చేరిన ఏఈవో శశాంకుకు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. సన్మానించిన వారిలో తెలంగాణ మలిదశ ఉద్యమనేత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లపు బుద్ధుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, సోషల్‌మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, నాయకులు జన్నపాల శ్రీను, బొడ్డు శ్రీను, పాకాల దినేష్, పంచాయతీ కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, మర్రి రమేష్, మేడబోయిన శ్రీను, అనంతుల శంకరయ్య, బోయ స్వామి రైతులు ఉన్నారు.



# లక్షలు వెచ్చించారు...లక్షణంగా వదిలేశారు..!

మోతె,22ఆగష్టు,ప్రభాతవార్త:

పల్లెల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా ఫలితం కనిపించడంలేదు.దీంతో ప్రజలు సీజనల్ వ్యాధులతో అనారోగ్యాల బారిన పడి వేల రూపాయలు ఆసుపత్రుల పాలవుతున్నాయి.గ్రామాలలో పారిశుధ్యంపై ప్రజలకు వివరించేందుకు ప్రభుత్వ శాఖ అధికారులు కనీసం ప్రయత్నించడం లేదు.దీంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అమలు కాకపోవడంతో కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా అవు తున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో నిర్మించిన కంపోస్టు షెడ్లు నిరుపయోగంగా మారి తడి పొడి చెత్తలు ఎక్కడికక్కడే కన్పించడమే నిదర్శనమని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

**నిరుపయోగంగా కంపోస్ట్ షెడ్లు:**

గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పంచాయతీలకు తగిన ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రతి పంచాయతీలో కంపోస్టు షెడ్‌లను నిర్మించింది.ఒక్కో గ్రామపంచాయతీలో షెడ్ల నిర్మాణానికి రూ.12 లక్షలు వెచ్చించింది. గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాల్సి అధికారుల అలసత్వంతో నిర్మాణాలు నిరుపయోగంగా మారాయి.ప్రజలకు తడి పొడి చెత్తపై అవగాహన లేకపోవడంతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో చెత్తను వేరు చేయకుండా వేస్తున్నారు. తీసుకొచ్చిన చెత్తను పంచాయతీ సిబ్బంది కంపోస్టు షెడ్ దగ్గర వేరు చేయాలి.అటువంటిది ఏమీ లేకుండానే గ్రామ పరిసరాల్లో దూరంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డువద్దకు చెత్త ట్రాక్టర్‌ను తీసుకుపోయి ఒక దగ్గర పేర్చి నిప్పు పెడుతున్నారు. దీంతో పొగ



వాయువులు అలుముకుని గ్రామాల్లో ప్రజలు అనారోగ్యాలపాలవుతున్నారు.

**తయారుకాని ఎరువు...వృధాగా నిర్మాణాలు:**

మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వం ఒక ట్రాక్టర్‌తోపాటు నీళ్ల ట్యాంకర్‌ను కేటాయించింది.గ్రామాల్లో తడి,పొడి చెత్తను వేరువేరుగా అందించేందుకు బుట్టలను పంపిణి చేసింది. తడి పొడి చెత్తపై అధికారులు అవగాహన కల్పించడంలేదు. సేంద్రీయ ఎరువులు తయారు చేసేలా నిర్మించిన కంపోస్టు షెడ్లు నిరుపయోగంగా ఉన్నాయి.ప్రస్తుతం గ్రామాల్లో సర్పంచుల పదవి కాలం ముగియడంతో గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి,ప్రత్యేక అధికారి సమక్షంలో పాలన కొనసాగుతుంది. గ్రామంలో పారిశుధ్యం,పరిశుభ్రత,అంటురోగాలు రాకుండా జాగ్రత్తలు, ప్రజలకు తడి పొడి చెత్తపై అవగాహన కల్పించడం ,తదితర అంశాలపై పనులు చేయాల్సి ఉంది.ప్రత్యేక అధికారుల పాలనలోనైనా కంపోస్ట్ షెడ్లపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గంజాయి

## -మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలి

కేతేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గంజాయి-మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించటం జరిగింది. ర్యాలీ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యంగా కొంత మంది యువత గంజాయి లాంటి మత్తు పదార్థాల వలన తమ జీవితాలను నాశనం చేసుకొని సమాజాన్ని కూడా కలవర పరుస్తున్నందున ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్‌పి సూచనల మేరకు అందరికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని మరియు వీటి వలన కలిగే అనర్థాలను వివరించారు. గ్రామాలలో ఎవరైన ఇలాంటి మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన కూడా టోల్‌ఫ్రీ నెం. 8712670266కు కాల్ చేయాలని వివరాలు గోప్యంగా ఉంచుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మదుసూదన్‌రెడ్డి, ఎంపిడివో శ్రీనివాస్‌రావు, డిఆర్‌డిఎ డిపిఎం డి.దామోదర్‌రెడ్డి, ఏపిఎం యాదమ్మ, ఏఎస్ఐ శ్రీనివాస్, పిసిలు రాంబాబు, సతీష్, సిసిలు యం. ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్, రమణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు వినోద వివిధ గ్రామాల నుండి సమాఖ్య ప్రతినిధులు హాజరుకావటం జరిగింది. ఏఓ పురుషోత్తం మరియు ఈడబ్ల్యూ, ఐసిడిఎస్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కస్తూరి ఫౌండేషన్

చండూరు రూరల్,22ఆగష్టు,ప్రభాతవార్త:

మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు గురువారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో నోట్‌బుక్స్,బ్యాగులు,మహనీయుల చిత్రపటాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం ఉంటుందని అన్నారు.కస్తూరి ఫౌండేషన్ 2017లో విద్యారంగాన్ని సేవారంగంగా ఎంచుకుని మన ఊరు మన బడి మన బాధ్యత అనే నినాదంతో పేదవాడు చదుకు చేరువ కాకపోతే చదువే పేదవాడి చెందకు వెళ్లాలని స్వామి వివేకానంద ప్రభోధాలను స్ఫూర్తిగా తీసుకుని ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నామన్నారు.మన ఊరి బడులను మనమే బాగు పర్చుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాదగోని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివని, ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో డబ్బు అందరి దగ్గర ఉంటుందికానీ సేవా కార్యక్రమాల ద్వారా



ఆ డబ్బును పది మందికి పంచే గుణం కొందరికి మాత్రమే ఉంటుందని,ఆ కొందరిలో ప్రథమ స్థానంలో కస్తూరి ఫౌండేషన్ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ల రామలింగయ్య,అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ రాములమ్మ, ఫౌండేషన్ సభ్యులు పేసర్ల హరీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రోళ్ల యాదగిరి, రుద్రా రమాదేవి పాల్గొన్నారు.

# చాకలిగట్టు అభివృద్ధికి కృషి

నాగార్జునసాగర్ 22 ప్రభాతవార్త

చాకలిగట్టు అభివృద్ధికి కృషి చేస్తామని టూరిజం, యువ జన సర్వీసులు,



సాంస్కృతిక, రాష్ట్ర పురావస్తు శాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ వాణి ప్రసాద్ అన్నారు. గురువారం చాకలి గట్టును పర్యాటక శాఖ డైరెక్టర్ ఈలా త్రిపాటి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, మాజీ టూరిజం సిఎండి ప్రస్తుత బుద్ధవనం మెంటర్ చెన్నూరి ఆంజనేయరెడ్డి, బౌద్ధ నిపుణులు, బుద్ధవనం కన్సల్టెంట్, చారిత్రక పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి, రాష్ట్ర పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్లు నారాయణ, నాగరాజు, తెలంగాణ టూరిజం సిఈ వెంకటరమణ, టూరిజం హోటల్స్ జనరల్ మేనేజర్ నాదన్, టూరిజం వాటర్ ఫ్లూయిట్ జనరల్ మేనేజర్ ఇబ్రహీం, బుద్ధవనం ఓఎస్‌డి సుధన్‌రెడ్డి, ఎఫ్‌డిఓ సంగీత, బుద్ధవనం డిఈలు దామోదర్, సుదర్శన్, బుద్ధవనం డిజైన్ ఇన్‌చార్జి శ్యామ సుందర్‌రావు, బుద్దవనం ఏఈ నజీష్, విద్యా విహార్ మేనేజర్ కిరణ్‌కుమార్, లాంచ్ యూనిటీ మేనేజర్ హరి తదితరులు సందర్శించారు.

# డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించాలి

## తహసీల్దార్‌కు వినతి

నాంపల్లి ,22ఆగష్టు,ప్రభాతవార్త:

ఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగు నీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించేవరకు తమ పోరాటం కొనసాగుతుందని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గురువారం నాంపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగు నీరు అందించి అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ



కీలకమైన డిపిఆర్‌ను ఆమోదించక పోవడంతో ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదని అన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్‌ను ఆమోదించి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి అయ్యేవరకు సిపిఎం దశలవారి పోరాటాలు నిర్వహిస్తుందని తెలపారు.ఈ పథకం సాధనకోసం అన్ని గ్రామాలో సంతకాల సేకరణ ,మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు, పోరాటం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు పల్లెటి వెంకటయ్య,గడ్డం గురుమూర్తి,లక్ష్మయ్య పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశ్వీరదించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

కొండమల్లేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:

నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కొండమల్లేపల్లి పట్టణ కేంద్రానికి చెందిన తోట ఝూన్సీసంతోషి నరసింహ దంపతుల కూతురు మమత వివాహం పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామిశెట్టి శ్రీనివాస్ కుమారుడు వంశీకృష్ణల వివాహం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఫంక్షన్‌హాల్‌లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుక మహోత్స వ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలనాయక్ హాజరై నూతన వధూ వరులను ఆశీర వ్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,మాజీ ఎంపీపీ దూది పాల రేఖ శ్రీధర్ రెడ్డి, నల్లగాసు జాన్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ దూది పాల వేణుధర్ రెడ్డి, నాయిని మాదవరెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేసన్ అధ్యక్షుడు సముద్రాల వెంకన , నీలా లక్ష్మయ్య, పానుగంటి మల్లయ్య, చీదేళ్ల వెంకటేశ్వర్లు, ఆలంపల్లి రాములు, ఆలంపల్లి ధనయ్య, ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు సముద్రాల ధనయ్య తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపురంలో పర్యటించిన కేంద్ర జలశక్తి అభ్యాన్ టీం ప్రతినిధులు

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త

జలశక్తి అభ్యాన్ సెంట్రల్ గవర్నమెంట్ టీం డిప్యూటీ సెక్రటరీ ఆఫ్ ఇండియా సౌరబ్ సింగ్, నోడల్ ఆఫీసర్,జెఎస్ఎ, సౌంటిస్ట్ సెట్రల్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్, టెకి న్కల్ ఆఫీసర్ ఉపేందర్ దొండేలు గురువారం నారాయణపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా పుట్టపాక గ్రామంలో





పిఎంకెఎస్‌వై నిధులతో నిర్మించబడిన బస్టాండ్‌ను సందర్శించి ఏక్‌ఫేడ్ మాకే నామ్ ప్రొగ్రాంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం వావిళ్లపల్లిలోని రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి గుట్ట వద్ద పార్కులేషన్ ట్యాంకు, రాక్ ఫీల్ డ్యాం సందర్శించారు. కమ్యూనిటి ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలు నాటారు. ఐకెపి టీంతో ప్రతినిధులు సహపంక్తి భోజనం చేసి వారితో ముచ్చటించారు. అక్కడి నుంచి రాచకొండ గ్రామంలోని మెట్ల బావిని సందర్శించారు. ఈ కార్యక్రమాల్లో పిడి నాగిరెడ్డి, ఎపిడి సురేష్, పిఓ వాటర్ షెడ్ ఇనాయత్ అలీ, ఎంపిడిఓ, ఎంపిఓ, ఎపిఓ, ఎపిఎం, పుట్టపాక , వావిళ్లపల్లి తదితర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి పాటిస్తుంది: మాజీ ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 22:
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి పాటిస్తుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హాలియా ప్రధాన సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు ఆంక్షలు , అర్థం లేని షరతులతో రైతులను మోసం చేస్తుందన్నారు. అర్హులైన రైతుల్లో పావు శాతం మందికి కూడా రుణమాఫీ కాలేదని 75 శాతం మందికి ఎగ్గొట్టి అరకొరగా చేసిన రుణమాఫీని గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. బ్యాంకుల



చుట్టు, అధికారుల చుట్టు తిరుగుతూ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జాన య్య, అను ముల శ్రీనివాస్‌రెడ్డి, రవినాయక్, పొదిల శ్రీనివాస్, యడవల్లి మహేందర్‌రెడ్డి, జువ్వాజి వెంకటేశ్వర్లు, నల్లగొండ సుదాకర్, మొగులయ్య, సైదాచారి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్‌పై రణం చేద్దాం

**-మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

మిర్యాలగూడ, ఆగస్టు 22 ప్రభాతవార్త
ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని రైతులకు వివరించేందుకు క్షేత్రస్థాయిలో టిఆర్ఎస్ పోరాడుతుందని, అవసరమైతే రుణమాఫీ పూర్తిస్థాయి అమలు కొరకు రైతులతో కలిసి రణం చేసేందుకు సిద్ధమని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ చేసిన మోసాన్ని తెలియజేసేందుకు, తెలంగాణతల్లిని అవమానించినందుకు నిరసనగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన పిలుపు మేరకుగురువారం స్థానిక తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాతలతో ప్రశ్ని స్థానికి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆంక్షలతో కూడిన రుణమాఫీ పథకాన్ని 40శాతం మంది రైతులకు మాత్రమే వర్తింపజేసి మోసం చేసిందని, రైతులను మోసం చేయడంకాంగ్రెస్‌కు కొత్త ఏమీ కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.49,500 కోట్ల రుణాలుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్లకు ప్రతిపాదన సిద్ధం చేసిక్యాబినెట్ సమావేశంలో రూ.31 వేల కోట్లు అని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బడ్జెట్‌లో 26వేల కోట్లు కేటాయించారన్నారు. అందులో ఇప్పటి వరకుకేవలం రూ.17,933 కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు చెబుతున్న ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బ్యాంకర్స్ సమావేశంలో కేవలం7,500 కోట్లు మాత్రమే రైతుల




ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రుణమాఫీ చేస్తాం హరీష్‌రావు రాజీ నామా చేయాలంటూ రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం రైతులు ఆందోళన చెందవద్దని చెప్పడంతో ఎవరి మాట నమ్మాలో తెలియని పరిస్థితి నెల కొందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్‌వెలిశెట్టి రామకృష్ణ, పట్టణ అధికారప్రతినిధి పిన్న బోయిన శ్రీనివాస్‌యాదవ్, నాయకులు రంగారెడ్డి, అన్నభీమోజు నాగార్జునా చారి, ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్‌కుమార్, వీరకో టిరెడ్డి, చౌగాని బిక్షంగౌడ్, పూనాటి లక్ష్మీనారాయణ,అమరావతి సైదులు, మట్టపల్లి సైదులుయాదవ్, కరుణాకర్‌రెడ్డి, బాబయ్య, తుమ్మలపల్లి ఫణీకుమార్, అయిల వెంకన్న, అయోధ్య, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రమళ్ల దినేష్, సాధినేని శ్రీనివాస్‌రావు, వజ్రం,టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు ఎండి షోయబ్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అంతా దగా, చెప్పేది ఒకటి చేసేది ఒకటి

**-ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

ఆలేరు ప్రభాతవార్త:
రుణమాఫీ అంతా దగా, చెప్పేదొకటి చేసేదొకటి, ఆరు గ్యారంటీల ఊసే లేదని, త్వరలో ప్రజలే గుణపాఠం చెప్తారని ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హరీష్‌రావు హాజరైన సందర్భంగా మాట్లాడుతూ.. నల్లగొండలో పర్యటిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఆగస్టు 15 నాటికి 100 శాతం రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన, అవి ఇప్పటివరకు 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని, నిబంధనలో తెరుగుల పేరిట రుణమాఫీని దూరం చేసేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఏ గ్రామానికి పోయిన సగానికి పైగా రుణమాఫీ





కాని రైతులే ఉన్నారని, చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య రుణమాఫీ విషయంపై స్వయోధ్య లేకుండా పోయిందన్నారు. వెంటనే కొండ పోచమ్మ, నవపేట్ నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని అన్నారు. తాము కరెంటు లేని పాలను అందిస్తే, కరెంటు కోతలతో రాష్ట్ర ప్రజలు విలవిలలాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పిఏసిఎస్ మొగులగాని మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మాజీ డైరెక్టర్ కుండే సంపత్, పత్తి వెంకటేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, వైస్ చైర్మన్ మాధవి వెంకటేష్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ఐలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి**

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 22:



గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలం తిమ్మాపురం గ్రామంలో గతంలో ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన ఇళ్ల బాధితులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా తిమ్మాపురం గ్రామంలో 34 మందికి ప్రకృతి వైపరీత్యం కింద మంజూరైన ఒక్కొక్కరికి 5200 చొప్పున 1,76,800 రూపాయలనే బాధితులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. అర్హులైన రైతులందరికి 2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపాల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, మండల తహసీల్దార్ జయశ్రీ, ఏఎస్‌వో రవీందర్‌రెడ్డి, గుర్రం సత్యనారాయణరెడ్డి, చింతల చంద్రారెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, పశిక రవి, తుమ్మురుగోటి రమేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు వ్యవసాయ విస్తరణ అధికారిగా వీరనాగరాజు

మేళ్లచెరువు ఆగస్టు 22 ప్రభాతవార్త
స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం రామాపురం నుంచి బదిలీపై మేళ్లచెరువుకు వచ్చిన మొర్రిమేకల వీరనాగరాజు మేళ్లచెరువు వ్యవ సాయ విస్తరణఅధికారిగా బాధ్యతలను చేపట్టారు. కందిబండ వ్యవ సాయ విస్తరణ అధికారిగా తురక సతీష్‌కుమార్, రామాపురం వ్యవసాయ విస్తరణ అధికారిగా దొంతగాని నరేష్ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిత్యం రైతులకు అందుబాటులో ఉంటామని వ్యవసాయ అభివృద్ధికి సహాయ సహకారాలుఅందిస్తామని అన్నారు.

## విధుల నిర్వహణతోనే గౌరవం

చిట్యాల రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:



ఉద్యోగులకు తమ విధుల నిర్వహణతోనే ప్రజల్లో గౌరవం దక్కు తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా గత కొన్నేళ్ళుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్ళిన వికాస్‌ను స్థానిక రైతువేదికలో గురువారం ఆగ్రామానికి చెందిన పలువురు నాయకులు, రైతులు శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం నూతనంగా విధుల్లో చేరిన ఏఈవో శశాంకుకు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. సన్మానించిన వారిలో తెలంగాణ మలిదశ ఉద్యమనేత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లపు బుద్ధుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, సోషల్‌మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, నాయకులు జన్నపాల శ్రీను, బొడ్డు శ్రీను, పాకాల దినేష్, పంచాయతీ కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, మర్రి రమేష్, మేడబోయిన శ్రీను, అనంతుల శంకరయ్య, బోయ స్వామి రైతులు ఉన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త
హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురంలో సిఎం సహాయనిది ద్వారా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.24,500ల చెక్కును లబ్దిదారుడు పొదిల దుర్గారావుకు ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ పేదలను ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ రంగయ్య, వెలిశెట్టి వెంకటేశ్వర్లు, కాల్వ సైదయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్భా, అదర్శ పాఠశాలల వసతి గృహాల అకస్మిక తనిఖీ

### జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి

*మిర్యాలగూడ, అగస్టు 22 ప్రభాతవార్త*

దామరచర్ల మండల కేంద్రంలోకి కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరంతరగతి వారీగా విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించి ఉపాధ్యాయినీలకు పీరియడ్ వారీగా పాఠ్య ప్రణాళికలు సిద్ధపరిచి బోధనా అభ్యసన ప్రక్రియలతో తరగతి గదులకు హాజరుకావాలని అదేశించారు. విద్యార్థినిల హాజరు పెంచి నెలవారి సిలబస్ పూర్తి చేయాలని, కఠిన అంశాలు ఇతర బోధనా సమస్యలు స్టడీ అవర్స్‌లోనివృత్తి చేయాలన్నారు. ఇంట్రిక్టివ్‌ప్లాట్ ప్యానెల్ బోర్డుల ద్వారా డిజిటల్ పద్ధతిలో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తద్వారా బాలికలు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. మధ్యాహ్న భోజనం వంటశాలను పరిశీలించి మెనూ ఖచ్చితంగా అమలు పరచాలని, వంటశాలను ఎప్పుడూ పరిశుభ్రంగాఉంచుకోవాలని అదేశించారు. అమ్మ అదర్శ పాఠశాల కమిటి ద్వారా మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్



ఇంజనీర్ సతీష్‌ను కోరారు. అనంతరం బొత్తలపాలెంలోని అదర్శ పాఠశాల బాలికల వసతి కేంద్రాన్ని పరిశీలించి స్టాక్ రిజిస్టర్, వంటశాల పరిసరాలను పరిశీలించారు. వసతి గృహాన్ని శుభ్రపరుచుకోవాలని,వర్షాకాలం పాఠశాల అవరణల ముందు నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రత్యేక అధికారిని అదేశించారు. వారి వెంట ఎంఇఓ బాలాజీనాయక్, ప్రత్యేకాధికారిణి ఎన్.అరుణ,్నపిన్సిపల్ హజారయ్యలున్నారు.

## పద్మ కుటుంబానికి అండగా ఉంటాం

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, అగస్టు 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన రమావత్ పద్మ ఇటీవల అనారోగ్యంతోమృతి చెందారు. గురువారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అమె దశదినకర్మలో పాల్గొని అమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులనుఓదార్చి అమె కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరంపార్టీకి అపద కాలంలో అన్ని విధాల అండగా ఉన్న కుటుంబాలను, కార్యకర్తలను కాపాడుకుంటామన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన పోరాడుదామన్నారు. పార్టీకి బలం కార్యకర్తలేనని వారిఅదుకునేందుకు పార్టీ



నాయకులు, కార్యకర్తలు పదవులతో సంబంధం లేకుండా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికిపోరాడాలన్నార.ఎరైతుబంధు జిల్లా సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తాజా మాజీ వైస్‌ఎంపిపిఅమరావతి సైదులు, మాజీ ఎంపిటిసి పానుగోతు ఈశ్వర్‌నాయక్, తక్కెళ్లపాడ్ తాజా మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్ తదితరులున్నారు.

## మిర్యాలగూడ ఏడిఏగా దేవ్‌సింగ్

*మిర్యాలగూడ, అగస్టు 22 ప్రభాతవార్త*



మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులుగా దేవ్‌సింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఉన్న రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం నూతనంగా ఎడిఏగా బాధ్యతలు స్వీకరించిన దేవ్‌సింగ్‌కు మర్యాదపూర్వకంగామిర్యాలగూడ, మాడ్గులపల్లి వ్యవసాయాధికారులు ధీరావత్ సైదానాయక్, శివకుమార్, ఎఇఓ రమేష్‌నాయక్, జూనియర్ అసిస్టెంట్‌శ్రీకాంత్‌లు సా ్వగతం పలికి పూల మొక్కను అందజేశారు.

## మున్సిపల్ సీఓ శ్రీనివాస్ సస్పెండ్

*'మిర్యాలగూడ, అగస్టు 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన కమ్యూనిటీ అర్గనైజర్(సీఓ)గా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్‌ను గురువారంనల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. లైంగిక అరోపణలు, లంచం తీసుకోవడం,విధుల పట్ల నిర్లక్ష్యం వంటి అరోపణలు వచ్చిన నేపధ్యంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూఉత్తర్వులు జారీ చేశారు. అరోపణలపై మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్‌ని విచారణ అధికారిగా నియమించగా పిడి నివేదిక అధారకంగాశ్రీనివాస్‌ని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

## బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం

*పెద్దవూర, ఆగష్టు 22 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో బీఎల్‌వోలకు ఓటర్ లిస్ట్ సవరణలకు సంబంధించి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజిని పావని, మండల విద్యాధికారి తరిరాము, జిల్లా శిక్షకుడు బాలు,నియోజకవర్గ శిక్షకులు పాపిరెడ్డి, దేవేందర్‌లు కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## అకస్మికంగా పిహెచ్సి తనిఖీ

*మిర్యాలగూడ, అగస్టు 22 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణం ప్రకాష్‌నగర్‌లో ఉన్న పిహెచ్‌సిని గురువారం నల్లగొండ జిల్లా వైద్య అరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్ అకస్మికంగా తనిఖీ చేశారు.రోగులకు అందుతున్న సేవల గురించి అరా తీయడంతో పాటు ఫీవర్ సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అయన వెంట డిప్యూటి డిఎంహెచ్‌ఓ ఎస్.గీతావాణి, డాక్టర్ నిపుణ్, సిహెచ్‌ఓ మోతిలాల్, హెచ్‌ఇఓ ప్రభాకర్‌లున్నారు.

## అరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

*మిర్యాలగూడ, అగస్టు 22 ప్రభాతవార్త*

వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ గురువారం నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ 17 ఏండ్లుగా అరోగ్యశ్రీ పథకంలో ప్రభుత్వ ప్రైవేట్ హాస్పిటళ్లలోవిధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమ్మె నోటీసులిచ్చి 17 రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వంస్పందించకపోవడం శోచనీయమన్నారు. చాలీచాలని వేతనాలతో గత విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రతతో పాటు పధోన్నతి కల్పించాలని కోరారు. సుజా, సుధాకర్, ఇందిరారాణి, సాలయ్య, శేఖర్, నాగరాజు, బషీరుద్దీన్, జుబేదా పాల్గొన్నారు.






## డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు**



*నేరేడుచర్ల ఆగష్టు 22 ప్రభాతవార్త*

రవాణా రంగంలో పనిచేసే డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు ప్రభుత్వాన్కిన డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక ఆటో డ్రైవర ్లను కలిసి వారి జీవన పరిస్థితి తెలుసుకున్న సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు గ్రామాలకు ఆర్టీసి బస్ సౌకర్యం లేదని అలాంటి అనేక గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పిస్తున ్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి ఆటో కార్మికుడికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించడంతోపాటు ఇండ్లు లేక ఇబ ్బందులు పడుతున్న వారికి గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఆటోలపైన పోలీసులు, ఆర్టీఏల వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని నివారించాలని కోరారు. ఆయన వెంట సిపిఐ నాయకులు కొమ్రరాజు వెంకట్, ఆటో డ్రైవర్లు వేణు, అంజి, గోపి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్లను ఉత్తమ ఉపాధ్యాయులుగా గౌరవించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 22 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ టీచర్లను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తి ంచి గౌరవించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యాదవ్ అనా ్నరు. గురువారం హుజూర్‌నగర్‌లో జరిగిన ప్రైవేట్ టీచర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాటా ్లడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 3 లక్షల మంది ప్రైవేట్ టీచర్లు 30 లక్షల మంది విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ ప్రభుత్వ టీచర్లకు దీటుగా విద్యా ఫలితాలు సాధించడంలో కృషిచేస్తున్నారని అన్నారు. చాలీ చాలని జీతాలతో పని చేస్తు ్న ప్రైవేట్ టీచర్లను ప్రభుత ్వం ఆదుకోవాలన్నారు. ప్రభుత ్వం గవర్నమెంట్ టీచర్లకు పెట్టిన అర్హతలు ఉన్నా ఉద్యోగాలు రాక ఎంతో మంది ఈ వ్యవస్థలో పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిఏటా గురు పూజోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5న ఉత్తమ టీచర్లుగా ప్రభుత్వ టీచర్లను గుర్తించినట్లుగానే ప్రైవేట్ టీచర్లను కూడా గుర్తించి గౌరవించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి ఆనందకుమార్, నాయకులు మన్నెం నాగరాజు, పయ్యావుల ప్రకాశ్, గొట్టె ఆంజనేయులు, విజయ్‌కుమార్, ఆర్.వెంకటరెడ్డి, శ్రీనివాసాచారి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి

### -ఎంపిడివో సరోజ

*గరిడేపల్లి,ఆగస్టు22 ప్రభాతవార్త*

భావి తరాలకోసం ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని గరిడేపల్లి ఎంపిడివో సరోజ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో గురువారం వనమహోత్సవంలో భాగంగా ఆమె మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో అందరు భాగస్వామ్యులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా ప్రభుత్వం ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి దానిని పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మొక్కలు నాటాలని కోరారు. దీనిలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని



ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపివో సురేష్,ఈసి సుజాత, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, టిఏ శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరితగౌడ్, బిల్‌కలెక్టర్ సతీష్, నర్సిరెడ్డి, నాగరాజు, పద్మ, శాంత, అంజమ్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.




## చిరంజీవి పేరుతో సేవా కార్యక్రమాలు

*గరిడేపల్లి,ఆగస్టు 22 ప్రభాతవార్త*



మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో పద్మవిభూషణ్, నటులు చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా గురువారం చిరంజీవి యూత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణి చేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పలకలు, పుస్తకాలు, పెన్సిల్‌లు అందచేశారు. ప్రతి ఏడాది చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి యూత్ సభ్యులు ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందాలని కోరారు. తొడేటి వెంకటేశ్వర్లు, మాజి సర్పంచు చిలక కాశయ్య, సిపిఎం నాయకులు షేక్ యాకూబ్, గోలి హుస్సేన్, దావాజి విజయ్, వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సైదిరెడ్డి, ఉపాధ్యాయులు బెజవాడ శ్రీనివాస్, రవీందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జెడ్పీ సిఈవో అప్పారావు

### వన నర్సరీని పరిశీలించిన జెడ్పీ సిఈవో

*పెన్‌పహాడ్,22ఆగష్టు,ప్రభాతవార్త:*

మూసి నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున మండలంలోని మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కార్యనిర్వాహక అధికారి అప్పారావు అన్నారు. గురువారం మండలంలోని దోసపహాడ్ వద్ద మూసి నది ప్రవాహాన్ని పరిశీలించి మాట్లాడారు. హైద్రాబాద్‌లో వర్షాలు అధికంగా కురవడం వల్ల మూసి నదికి వరద ఉధృతి పెరిగిందని, దీంతో బుధవారం అధికారులు మూసి నది గేట్లను ఎత్తి ఏటిలోకి నీటిని వదలడం జరిగిందని,చేపలు పట్టే జాలరులు ,ఇసుక రవాణాకు వెళ్లేవారు, పశువులను మేపేవారు మూసి పరివాహక ప్రాంతం సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు నీటి ఉధృతి తగ్గేవరకు అప్రమత్తత పాటించాలని కోరారు. అంతకుముందు అనంతారం గ్రామంలోని వన నర్సరీని,స్మశాన వాటికను , ప్రకృతి వనాన్ని




పరిశీలించారు.వన మహోత్సవంలో భాగంగా మండలానికి కేటాయించిన మొక్కలను నాటి వాటి సంరక్షణకు ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, ఎంపివో సంజీవయ్య,ఎపివో రవి, పంచాయతీ కార్యదర్శి సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

*మోతె,22ఆగష్టు,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ నూకల యుగందర్‌రెడ్డి సోదరుడు నూకల వెంకటరెడ్డి ,జ్యోతి హర్షితరెడ్డిల వివాహం మామిళ్లగూడెంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగి ంది.ఈ వివాహానికి మాజి మంత్రి



,సూర్యాపేట శాసన సభ్యులు జి.జగదీష్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శోభన్‌బాబు, శ్రీనివాస్‌గౌడ్,జిల్లా నాయకులు,ఆయా గ్రామాల మాజి సర్పంచ్‌లు,మాజి ఎంపిటిసిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థులచే రైతులకు అవగాహన

*పెన్‌పహాడ్,22ఆగష్టు,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అనాజిపురం రైతు వేదికలొ భాగస్వామ్య గ్రామీణ అంచనా (పిఆర్ఏ) కార్యక్రమాన్ని కెవికె గడ్డిపల్లి ఆధ్వర్యంలో లయోలా అకాడమీ ఓల్డ్ అల్వాల్ సికింద్రాబాద్ బిఎస్సీ హనర్స్ అగ్రికల్చర్ సైన్స్ అండ్ గ్రామీణాభివృద్ధి నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల బ్యాచ్(2024-25 ) విద్యార్థులచే గురువారం గ్రామ ప్రజలకు ,రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు అనాజిపురం గ్రామ పటాన్ని,గ్రామంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను,పంటల వివరాలు,నేల రకాలు, పురుషులు,స్త్రీల సంఖ్య,నేల వనరులు,గ్రామంలో ఉన్న సమస్యలను చిత్రలేఖనం రూపంలో రూపొందించి స్థానిక రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం వరి సాగు చేస్తున్న పొలాలను



సందర్శించి పంటలో ఆకుముడతను గుర్తించి సస్యరక్షణ చర్యలను చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కెవికె గడ్డిపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఏ నరేష్,ఏఈవో కె.మురళి, రైతులు దామోదర్‌రెడ్డి,బహదూర్, భరత్, జానకిరాములు, సైదిరెడ్డి, కృష్ణారెడ్డి,సిహెచ్ నాగిరెడ్డి,వెంకట్‌రెడ్డి, నారాయణ ,ఉమా మహేశ్వర్, దేవయ్య, కేశవ్, చందు,అంజయ్య, గురువయ్య,వ్యవసాయ కళాశాల విద్యార్థులు లిఖిత,శ్రీజ,శ్రావణి,అఖిల,హరిణి, అశ్రిత,పాల్గొన్నారు.

## నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరుమీద

*పెన్‌పహాడ్,22ఆగష్టు,ప్రభాతవార్త:*

వన మహోత్సవంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి నాగరాజు ,టిఏ ఏకస్వామి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరుమీద అనే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా లపు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు.



అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ కుటుంబం అంతటిని బాధ్యతగా ఒక గొడుగు కింద సంరక్షిస్తుందని అదేవిదంగా పర్యావరణంలోని జీవరాశుల నుండి మనుగడకు మొక్కలు కీలకమన్నారు. వానాకాలంలో మొక్కలు నాటడానికి అనువైన సమయం అని వనమహోత్సవదం నిర్వహిసూనత అమ్మ పేరుతో ఒక మొక్కను ప్రతి ఒక్కరూ నాటాలని ఉధ్యమంలా తమతమ ఇండ్లలో మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం కృష్ణప్రసాద్, పిడి రవి,ఎఎన్ఎం దుర్గా భవాని ,ఆశా కార్యకర్తలు వెంకటరమణ, కవిత, గ్రామ పంచాయతీ సిబ్బంది చిలువేరు సైదులు, సత్తమ్మ,ఎల్లమ్మ, నీరజ, రమణ ,రజిత, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీనియం కలుపు మొక్కల నివారణపై అవగాహన

*త్రిపురారం,22ఆగష్టు,ప్రభాతవార్త:*

పర్యావరణానికి నష్టం చేయడంతోపాటు కాలుష్యాన్ని వెదజల్లి పంటలకు కీడు చేసే పార్టీనియం(వయ్యారిభామ)కలుపు మొక్కల నివారణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఏఐసిఆర్‌పి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.రాంప్రకాష్ అన్నారు.ఈ నెల 16 నుండి 26 వరకు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన వయ్యారిభామ కలుపు మొక్కల నివారణ వారోత్సవాలలో భాగంగా గురువారం వీడ్ మేనేజ్‌మెంట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.పద్మజతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్,రాములమ్మ, పల్లవి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## మా భూమిని మాకు పట్టా చేయాలి

*మద్దిరాల, ఆగస్టు 22 ప్రభాతవార్త:*



గత 45 సంవత్సరాల క్రితం రావుల వీరారెడ్డి వద్ద మా తండ్రి కుందూరు అమృత రెడ్డి కొనుగోలు చేసిన భూమిని మాకే పట్టా చేయాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కుంటపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 34లో ఉండబడిన 25గుంటల భూమిని వీరారెడగ్డి కుమారుడు నర్సింహా రెడ్డి పట్టా చేయకుండా రోడ్డు విస్తరణలో తీసివేయబడిందని తెలపగా అమృతరెడ్డి కుమారులైన విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు మేము కొనుగోలు చేయక ముందుకు రోడ్డు విస్తరణ జరిగిందని రోడ్డు విస్తరణలో తీసివేయబడిన భూమికి నరసింహారెడ్డి తల్లి సత్యమ్మ రోడ్డు విస్తరణలో పోయిన భూమిక వచ్చిన డబ్బులు తీసుకున్నారని అన్నారు. తహసీల్దార్ అమీన్‌సింగ్‌ను వివరణ కోరగా రికార్డులను పరిశీలించి పక్క రైతుల వాంగ్మూలం తీసుకొని రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.

# జిల్లా కేంద్రం ఆసుపత్రిని సందర్శించిన గ్లోబల్ ప్రాక్టీస్ ఫర్ హెల్త్, న్యూట్రిషన్ పాపులేషన్, సౌత్ ఏషియా బృందం

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లా గ్లోబల్ ప్రాక్టీస్ ఫర్ హెల్త్, న్యూట్రిషన్ పాపులేషన్, సౌత్ ఏషియా ప్రపంచ బ్యాంక్ బృందం ప్రతినిధులు భువనగిరి వైద్య కళాశాల ఆసుపత్రిని పరిశీలించారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్, భువనగిరి, అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు. గ్లోబల్ ప్రాక్టీస్ ఫర్ హెల్త్, న్యూట్రిషన్ పాపులేషన్, సౌత్ ఏషియా ప్రతినిధుల బృందం అపర్ణ సోమనాథన్ ప్రాక్టీస్ మేనేజర్ అజయ్ టాండన్, లీడ్ హెల్త్ ఎకనామిస్ట్, అమిత్ నాగరాజ్, సీనియర్ హెల్త్ స్పెషలిస్ట్ లక్ష్మీ శ్రీపాద, టెక్నికల్ కన్సల్టెంట్ వారు, జిల్లా ప్రధాన ఆసుపత్రి, తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌లోని ఉన్న సౌకర్యాలు, పరికరాలు, రోగులకు అందుతున్న సేవలు, అందులో సిబ్బంది అందిస్తున్న సేవలు, రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌లో అందిస్తున్న రక్త పరిక్షల వివరాలు, రక్త నమూనాలు జిల్లాలోని వివిధ ఆసుపత్రుల నుండి తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ చేరే రవాణా సౌకర్యాలు పరిశీలించారు. రక్త పరిక్షలు చేసే యంత్రాలను పరిశీలించి, రక్త పరీక్షల రిపోర్ట్ రోగులకు చేరే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. భువనగిరి వైద్య కళాశాల ఆసుపత్రిలో అందుతున్న



మెరుగైన వైద్య సేవల గురించి అక్కడ ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు తగిన సూచనలు ఇచ్చారు. రోగులకు అవసరమైన సామాగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బి.మంజునాథ్ నాయక్, సీఐఒ, ఎన్‌హెచ్ఎం, జెడి ఏటీఎం డాక్టర్ నందిత, స్టేట్ క్వాలిటీ నోడల్ ఆఫీసర్, డాక్టర్ ప్రసాద్ స్టేట్ తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ నోడల్ ఆఫీసర్, డాక్టర్ రాజారావు, సూపరింటెండెంట్, మెడికల్ కాలేజ్ భువనగిరి, డాక్టర్ చిన్నా నాయక్, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎల్.యశోద, ఇన్చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మనోహర్ పాల్గొన్నారు.

# ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

భువనగిరి ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే, పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి బీఆర్ఎస్ పట్టణ పార్టీ, మండల పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల వరకు తీసుకున్న రుణాన్ని వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని రైతులందరికీ ఎలాంటి నిబంధన లేకుండా రూ. 2లక్షలను వెంటనే మాఫీ చేయాలని, మాఫీ అయ్యేంతవరకు ప్రజల పక్షాన ఎన్ని పోరాటాలకైనా వెనుకాడమని, రైతులందరికీ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,



మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, మాజీ జెడ్పిటీసీ బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో స్వయం సహాయక సంఘాలు చాలా పటిష్ఠంగా ఉన్నాయి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తెలంగాణలో స్వయం సహాయక సంఘాలు చాలా ప్రతిష్టంగా పనిచేస్తున్నాయని నార్త్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆర్ఆర్బి అధికారులు అన్నారు. గురువారం ఎన్ఐఆర్డీ హైదరాబాద్ నందు ఆర్ఆర్బి అధికారులు నార్త్ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన 30 మంది సభ్యులు హైదరాబాదులో ఈనెల 21 నుండి 23 వరకు ట్రైనింగ్ తీసుకోవడంలో భాగంగా గురువారం తుర్కపల్లి మండలంలోని ఎస్‌హెచ్‌జి, వివో, ఎమ్మెస్ మీటింగ్‌లను వీక్షించుటకు వచ్చారు. ఉదయం వెంకటాపూర్ గ్రామంలోని రెండు ఎస్‌హెచ్‌జి మీటింగులు అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని సమైక్య కార్యాలయంలో ఎమ్మెస్ మీటింగ్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లతో ఇంట్రాక్ట్ అయ్యి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అప్పు మంజూరు, అప్పు చెల్లింపులు, బ్యాంకులో అప్పు మంజూరు విధానము, మహిళా సంఘాలు నిర్వహించే వివిధ కార్యక్రమాలు, మండల సమైక్య ధార కుట్టు శిక్షణ, స్కూలు యూనిఫామ్స్, మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణ, మహిళల సంఘాల ద్వారా పై అన్ని కార్యాక్రమాలు మండలంలో మహిళా గ్రూపుల ద్వారా నిర్వహిస్తున్నందుకు చాలా ఆనందాన్ని, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, డిపిఎంలు శ్రీనివాస్, సునీల్ రెడ్డి, ఏటీఎంలు యాదగిరి, జానీ, మల్లేశం, ఆనంద్, సీసీలు పరుశరాములు, బాల నర్సయ్య, మండల సమైక్య అకౌంటెంట్ లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ షాహిని, మండల సమైక్య ఓబి మౌనిక, పదన్న, శిరీష, మండల సమైక్య, గ్రామ సంఘం ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

# వరి పైరుపై కాండం తొలుచు, ఎండ తెగులు నివారణకు చర్యలు చేపట్టాలి

రాజాపేట ప్రభాతవార్త:



వరి పైరుపై ఆశిస్తున్న కాండం తొలుచు, ఎండ తెగులు నివారణకు రైతులు తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. బుధవారం పలు గ్రామాలో పంటల పరిశీలన అనంతరం రైతులకు తగు సూచనలు అందజేశారు. రైతు సోదరులకు వరి పొలంలో కాండం తొలుచు పురుగు, బ్యాక్టీరియా ఎండ తెగులు గమనించినట్లు, కాండం తొలుచు పురుగు నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 50 (స్ప్రే) 400 గ్రామ్స్ ఎకరానికి బ్యాక్టీరియా ఎండ తెగులుకు హైడ్రో క్లోరైడ్ 600 గ్రామ్ ప్లస్ ప్లాంటోమైసిన్ 60 గ్రామ్స్ ఎకరానికి పిచికారి చేయాలన్నారు. రైతులు దంటు గుళికలు వేస్తున్నారని, దాని వలన పురుగు చనిపోవడం ఉందని, లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద రైతు తీసుకోవాలని సూచించారు.

# 1104 నుండి 327 సంఘంలో చేరిక

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లాకు ఆత చెంది న లైన్ మెన్ యమగాని వెంకటయ్య, రాజాపేట మండలానికి చెందిన అసిస్టెంట్ లైన్మెన్ శశి కుమార్‌లు, ఐఎన్‌టియుసి, 327 విద్యుత్ కార్మికులకు చేసే పనిలో ఆకర్షితులై 327 యూనియన్‌లో గురువారం చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సుంకు సతీష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొసంగి శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి.రమేష్ కుమార్; జిల్లా సీనియర్ నాయకులు ఇబ్రహీం అలీ, డివిజన్ సెక్రెటరీ గ్యార నర్సింగరావు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్, డివిజన్ ట్రెజరర్ రాపోలు రామచంద్రారెడ్డి, ఆలేరు సబ్ డివిజన్ లీడర్ ఎర్ర బాలరాజు, మోత్కూర్ సెక్షన్ లీడర్ మహేష్, 327 నాయకులు రమేష్, సతీష్ కుమార్, బాలకృష్ణ, గోపి, హైమత్, చిన్న పిసిపి, రాజు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# పాముకుంటలో బాధిత కుటుంబాలకు రంగ నరేష్ గౌడ్ చేయూత

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, దాత రంగ నరేష్ గౌడ్ గురువారం బాధిత కుటుంబాలకు 100 కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఇటీవల మరణించిన మాచర్ల బిక్షపతి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని పాండు, చిందం కనకయ్య, పట్నం గణేష్, నర్సయ్య, కనకయ్య, చంద్రమౌళి, కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన జోగు మైసయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని పాండు, పట్నం గణేష్, మల్లయ్య, దాసు, రాజయ్య, జై భీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, బాధిత కుటుంబ సభ్యులు రంగ నరేష్ గౌడ్ అభినందించి కృతజ్ఞతలు చెప్పారు.

# మాజీ ఎంపీపీ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న గిరిజన నాయకులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకురాలు గోపగాని బాలమని యాదగిరి గౌడ్ కుమారుడు గోపగాని శ్రీనాథ్ గౌడ్ లాస్య వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగియి. బొందుల ఫంక్షన్ హాల్ జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, ఆప్తులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతన వధూవరులను దీవించారు.

# రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ నిరసన

రాజాపేట ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో ఈడి కార్యాలయం ముందు గురువారం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సేబీ చైర్మన్ మాధవి భూచ్ రాజీనామా చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ధరించి ఎస్బీలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ , నాయకులు విఠల్ నాయక్, డైరెక్టర్ కత్తులు అంజిరెడ్డి, నమిల కేదార్ గౌడ్, పాండవుల బసవరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి**

**- హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయ కమిటి ఇంఛార్జ్ నరసింహారెడ్డి**



*నేరేడుచర్ల ఆగష్టు 22 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయ కమిటి ఇంఛార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం నేరేడుచర్ల, గరిడేపల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ము ందు అనేక హామీలిచ్చి వాటిని అమలు చేయలేక పూటకోక నాటకం ఆడుతున్నారని విమర్శించారు. మొదటి, రెండు, మూడవ విడతల్లో అనేక కొర్రీలు పెట్టి వేలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుంటే రైతులు మాత్రం రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకులు, వ్యవసాయ అధికారి కారా ్యలయం చుటూ ్ట కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు వేయడమే రైతులు చేసిన పాపమా అని ప్రశ్నించారు. బ్యాంకర్ల లెక్కల ప్రకారం స్వల్పకాలిక బ్యాంకు రుణాలు తీసుకున్న రైతుల సంఖ్య 50 లక్షలకు పైగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఆంక్షలు విధించిన తర్వాత రూ.49,500 కోట్లు రుణాలు ఇవ్వాల్సి వస్తుందని చెప్పి తర్వాత మాట మార్చి రూ.40 వేల కోట్లు ఇస్తామని క్యాబినెట్‌లో మాత్రం రూ.81 వేలకోట్లు తీర్మానం చేసి రుణమాఫీ చేస్తున్నామని చెప్పి చివరికి రూ.12 వేల కోట్లు కూడా చేయకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 26 లక్షల మందికి ఇప్పటికే రుణమాఫీ అయిందని ఇంకా 17 లక్షల 18 వేల మందికి చేయాల్సి ఉందని తెలిపారు. మిగిలిన 8లక్షల మంది రూ.2 లక్షలకుపైగా రుణం తీసుకోవడం వల్ల వారికి రుణమాఫీ వర్తించదనడం సమంజసమా అన్నారు. ఎవరికి ఎంత రుణం ఉంటే ఏమిటి మీరు ఇస్తామని ప్రకటించిన రూ.2 లక్షల వరకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దేశం గర్వపడేలా తెలంగాణలో మాజీ సిఎం కెసిఆర్ అంబేద్కర్ సచివాలయం నిర్మించి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. కానీ సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించి రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తానని అనడం ఎంత వరకు సబబని అన్నారు. తెలంగాణ అస్థిత్వాన్ని కించపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని దానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ రైతులు, ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని కోరుతూ తహసిల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో డిసిసిబిడైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మాజీ మార్కెట్ కమిటి చైర ్మన్లు నాగండ్ల శ్రీదర్, కడియం వెంకటరెడ్డి, మాజీ ఎంపిపిలులకుమళ్ల జ్యోతిభిక్షం, చెన్నబోయిన సైదులు, మండల ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య, ఉపాధ్యక్షుడు సుదర్శన్, నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి, రాంరెడ్డి, వింజమూరు రాములు, రాపోలు నవీన్, మురళి, లంకపల్లి నాగార్జున, జిలకర రామస్వామి, శ్రీరామ్మూర్తి, శ్రీనివాసరెడ్డి, ఇంతియాజ్,. శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

# సరైన చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధిని నివారించవచ్చు

**- మండల వైద్యాధికారి డాక్టర్ కళ్యాణి**



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 22 ప్రభాతవార్త*

సరైన వైద్య చికిత్స, రోజువారి మందులతో క్షయ వ్యాధిని మరింత సులభంగా నివారించవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ కళ్యాణి అన్నారు. గురువారం హు జూర్‌నగర్ కనకదుర్గ గుడి అన్నదాన సత్ర ఆవరణలో నిర్వహించిన క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు , రాత్రివేళల్లో జ్వరం, కళ్లెలో రక్తజీరలు కనపడటం, అలాగే బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని ఒకవేళ వ్యాధి ఉన్నట్లు తెలిస్తే ప్రభుత్వ ఆస్ప త్రుల్లో లభించే ఉచిత మందులు లభిస్తాయని తెలిపారు. అలాగే రోగులు మంచి పౌష్టికాహారం నివారణ మందులు సక్రమంగావాడి వ్యాధిని దూరం చేసుకోవచ్చన్నారు. క్షయ వా ్యధి ఉన్న రోగి నిర్లక్ష్యంగా ఉంటే అతని సమీపంలో ఉండే 12 నుండి 15 మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయాన్ని ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియజేసి చైతన ్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూని టి హెల్త్ ఆఫీసర్ పద ్మ, టిబి హెచ్‌వి మమత, ఎల్‌టి రమేష్, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, విజయశ్రీ, సావిత్రి, ఆశ కార్యకర్తలు, వైద్య సహాయానికి వచ్చిన ప్రజలు పాలొ ్గన్నారు.

# మున్నూరు కాపు కార్పోరేషన్‌కు రూ. 2 వేల కోట్ల నిధులు కేటాయించాలి

**- మంత్రివర్గంలో కాపులకు చోటు కల్పించాలి**

**- మున్నూరు కాపు కార్పోరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలి**



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 22 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఉన ్న మున్నూరు కాపు కార్పోరేషన్‌కు ప్రభుత్వం రూ.2 వేల కోట్ల నిధులు విడుదల చేయాలని మున్నూరు కాపుసంఘం రాష్ట్ర కార ్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అద్యక్షులు కొండా దేవయ్య పటేల్ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం కాపు కార్పోరేషన్‌కు చైర్మన్‌ను ప్రభుత్వం తరపున నియమించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపులకు జనాభా ప్రాతిపదికన నామినేటెడ్ పదవుల్లో, మంత్రి వర్గంలో స్థానం కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో మున్నూ రు కాపులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి ఎన్నికల్లో గెలిచేందుకు సహాయం చేశారని మున్నూరు కాపుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఈ సమా వేశంలో సంఘం నేతలు కామిశెట్టి వెంకటేశ్వర్లు, శాసనాల నాగ సైదయ ్య, తోట భిక్షం , ఆవుల వెంకటయ్య, వీరస్వామి, శ్రీనివాస్, నర్సి ంహారావు, ఏనుగుల సత్య నారాయణ, ఆవుల చంద్రయ ్య, వీరస్వామి పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి లయన్స్ క్లబ్ చేయూత

*నేరేడుచర్ల ఆగష్టు 22 ప్రభాతవార్త*

మండల పరిదిలోని జానల్‌దిన్నెకు చెందిన నేరేళ్ల ప్రమీల కుటుంబానికి లయన్స్ క్లబ్ చేయూతనందించింది. గత మూడు సంవత్సరాలుగా అనారోగ్యం , ఆర్ధిక ఇబ్బ ందులతో బాధపడుతుండగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామస్వామి ఆధ్వర్యంలో నెలకు సరిపడు కిరాణం, కూరగాయలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్ ్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్, క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథం, గ్రామస్థులు తక్కెళ్ల నాగార్జున, బోయ పవన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# హుజూర్ నగర్ వార్త

## పాడిగేదెల పెంపకం వల్ల ఆర్థికంగా అభివృద్ధి

**- డా.ఉషారాణి**



*మేళ్లచెరువు ఆగష్టు 22 ప్రభాతవార్త*

స్థానిక మహిళ సమాఖ్య కార్యాలయంలో గురువారం మహిళ రైతులకు జరిగిన పాడి పశువుల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం శిక్షణ సదసు ్సలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ అన్ని గ్రామాలలోని మహిళలందరు శ్రద్ధగా పాడి గేదెలను, పెరటి కోళ్లను పెంచాలని, దీని ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. గేదెల పెంపకం గురించి, దూడల పెంపకం గురించి, పెరటి కోళ్ల పెంపకం గురించి సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు. ఈ సదస్సులో ఏపిఎం శ్రీనివాసరావు, జెపి నీలిమ, లలిత, సక్కుబాయి. కృష్ణమోహన్. మేరీతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారి సన్నిధిన ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు ఆగష్టు 22 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామ పంచాయితీ పరిధిలోగల ప్రియా సిమెంట్ ఆవరణలో వేంచేసియున్న శ్రీ విజయగణపతి దేవాలయంలో శ్రావణ గురువారం సంకష్ట హరచతుర్థి సందర్భంగా గణపతిస్వామివారి సన్నిధిన సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడి సేవలు, వి శేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకులు స్వర్ణయాజి, వెంకటనారాయణ, పరిశ్రమ అధికారులు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు ఆలయమునకు ప్రసాదముల పాట ద్వారా రూ.3లక్షల 7 వేలు రాబడి

*మేళ్లచెరువు ఆగష్టు 22 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం జరిగిన వేలంపాట కార్యక్రమంలో సంవత్సరం కాలంపాటు కొబ్బరికాయలు, పూలు, పండ్లు, పూజ సామాగ్రి అమ్ముకునే హక్కు పొందే పాటకు రూ.2 లక్షలు, లడ్డు, పులిహోర ప్రసాదములు అమ్ముకునే పాటకు రూ.1 లక్ష 7 వేలు, మొత్తం మీద రూ.3,7,000కు దామరచర్లకు చెందిన రాజు పాట దక్కించుకున్నారు. ఈ కార్యక్రమాలలో దేవాదాయశాఖ ఇన్‌సె ్పక్టర్ రమేష్, కార్యనిర్వ హణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఓరుగంటి నర్సి ంహారావు, కమతం శ్రీని వాసరావు, పసుపులేటి శంభయ్య, చాగంరెడ్డి కమలారెడ్డి, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డితోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాలొ ్గన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



మోత్కూర్ ప్రభాతవార్త:

ఎన్నికలకు రాకముందుకు తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత కొద్ది మందికి రుణమాఫీ ఇచ్చి పొంతన లేని మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్‌పై నిరసన వ్యక్తం చేస్తూ తిరుమలగిరి చౌరస్తా వద్ద శాంతియుతంగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌పై, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, మండల పాఈర్ట అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, కొండ సోమల్లు, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు దబ్బటి శైలజ అన్నారు. గురువారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. శాంతియుతంగా తిరుమలగిరి చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేస్తూ రైతులకు అండగా నిలబడిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్యని వారు విమర్శించారు. ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులపై అదే ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు రావడానికి అనుమతి ఇవ్వడం పోలీసుల వైఫల్యమేనని, దీనికి పోలీసులు బాధ్యత వహించాలని అన్నారు. రుణమాఫీ చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి కొద్ది మందికి రుణమాఫీ చేసి 2018 నుండి 2023 డిసెంబర్ వరకు కట్ ఆఫ్ డేట్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని, కేవలం మొక్కుబడిగా ఐదు సంవత్సరాలలో మాఫీ అయిన వారికే మాఫీ ఇచ్చి కట్టలేని రైతులకు రుణమాఫీ చేయకపోవడం ఇంతకంటే దుర్మార్గం లేదని అన్నారు. 2018 కంటే ముందు 2014 నుండి 2017 వరకు ఇచ్చిన రుణాలకు కూడా రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. మంత్రులు పొంతలు లేని మాట్లాడుతూ, బ్యాంక్ అధికారులపైన వ్యవసాయ అధికారులు, వ్యవసాయ అధికారులపైన బ్యాంక్ అధికారులు తప్పించుకోవడం కోసం ప్రయత్నం చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అండం రాజిరెడ్డి, పానుగుల విష్ణు, గజ్జి మల్లేశం, మర్రి అనిల్ కుమార్, పురుగుల మల్లయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఔషధ మొక్కలు పంపిణీ

## - కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అందజేత



హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 22 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంస్థ (సిజీఆర్) ఆధ్వర్యంలో గురువారం స్కూల్‌ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమం ద్వారా పాఠశాలకు 30 ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా బాధ్యులు మామిడి శంకర్‌మాట్లాడుతూ జిల్లాలో 22 పాఠశాలల్లో ఔషధ మొక్కలను తమ సంస్థ ద్వారా పంపిణీ చేసి ఉపాధ్యా యులను, విద్యార్థులకు ఔషధ మొక్కల ప్రాధాన్యతను, వాటిఉపయోగాలను తెలియజేస్తున్నామని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక క్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎండి.అబ్దుల్ లతీఫ్, ఉపాధ్యాయులు మొక్కలను పాఠశాలలో నాటి బొటానికల్ గార్డెన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. అలాగే పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్ సభ్యులను ఎంపిక చేసి మొక్కల బాధ్యత అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, జయప్రద, విజయలక్ష్మి, కమలమ్మ, విద్యార్థి నిలు పాల్గొన్నారు.

# రుణ మాఫీ ఒట్టి బూటకం

## - రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 22 ప్రభాతవార్త

రుణ మాపీ ఒట్టి బూటకమని రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం, దగా చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత వ్ం రైతులను రుణమాఫీ పేరుతో తెలంగాణ రైతాంగాన్ని మోసానికి నిరసనగా కెటిఆర్ఇచ్చిన పిలుపు మేరకు ఆర్డీవో ఆఫీస్ ఎదురుగా నిరసన కార్య క్రమం చేపట్టారు. కార్యక్రమంలో




ముందుగా తెలంగాణ తల్లికి పాలాభిషేక ం చేసి అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించి ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఒంటెద్దు నర్సింహారెడ్డి మాట్లాడుతూ కెటిఆర్ పిలుపు మేరకు హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా అన్ని మండల, జిల్లా కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలలో భాగంగా బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, ప్రజాపాలన బూటకం, అందరికీ రూ.2 లక్షలు రుణమాపీ చేయాలంటూ డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా రూ.17 కోట్ల రుణమాఫీ మాత్రమే జరిగింది. కా ం గ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది. గతంలో రూ.30, 40 వేల కోట్లు అవసరమని రైతు రుణమాఫీ అని చెప్పి ఇపుడు రూ.17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. రాష్టవ్యాప్తంగా 49 లక్షల మంది రైతులు ఉంటే అందులో 22 లక్షల మంది రైతు రుణమాఫీ చేశారు. రేవంత్‌రెడ్డి అబద్దాల వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేస్తునా న్నరని, రాష్ట్రంలో మంత్రులు ఒక మాట ముఖ్యమంత్రి ఒక మాట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత వ్ం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే విదంగా అనేక పోరాటాలు చేస్తామని తెలిపారు. ఎన్నడు తెలంగాణ ఉద్య మంలో పాల్గొనని రేవంత్‌రెడ్డికి ఉద్యమ స్ఫూర్తి గురించి ఏం తెలుసు.. ఎక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం ఇక్కడ ఎందుకు.. తెలంగాణ తల్లిని అవమానపరిచేలా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే దగ్గర రాజీవ్ విగ్రహం ఏర్పాటుచేస్తానని ఉద య్మ ద్రోహమే.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాజీవ్ విగ్రహాలు సరిపోలేదా ,, ఎంతో గొప్పగా చెప్పుకునే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహం ఎదుటనే రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా దీనిపై స్పందించి రైతుల పక్షాన నిలబడతారా లేదో ఆయనే తెలుసుకోవాలి.. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు స్థలంలోనే రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడానికి అందరు వ్యతిరేకించాలన్నారు.

# తుంగతుర్తి వార్త

## అరాచకాలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం

తిరుమలగిరి ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరాచకాలు చేయాలని చూస్తే తగిన బుద్ధి చెప్తామని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్ అన్నారు. గురువారం తెలంగాణ చౌరస్తాలో జరిగిన రాళ్లదాడి ఘటన సందర్భంగా విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలుంటే దరఖాస్తులు తీసుకొని ఎమ్మెల్యే మందుల సామేలు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెలితే సమస్యలు పరిష్కరిస్తాం కానీ బిఆర్ఎస్ నాయకులు అరాచకాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే సహించమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, అంబేద్కర్, శాగంటి రాములు, బత్తుల శ్రీను, హాఫీస్, కిస్టూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

### -రుణమాఫీ కాని రైతులు అధైర్యపడొద్దు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా నిలిచారని అడ్డగూడూరు పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు.



గురువారం చిన్న పడిశాల గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాటా ్లడారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమాఈలను తూచా తప్పకుండా అమలు చేస్తూ, రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రుణమాఫీ కానీ రైతులు అధైర్యపడోద్దని, అర్హులందరికీ రుణమాఫీ అవుత ుందని అన్నారు. రైతు రుణమాఫీతోనే కాకుండా రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కొన్ని కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులను బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగానే రోడ్లపైకి తీసుకు వస్తున్నారని ఆరోపించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. రుణాలు మాఫీ కానీ రైతులు ప్రభుత్వం నియమించిన వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిక్షం రెడ్డి, సమ్మయ్య, రాంబాబు, మల్లయ్య, చెన్నయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్టు 22 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

కట్టంగూర్, ఆగస్టు 22,(ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కట్టంగూర్ ఎపిఓ కడియం రాంమోహన్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలవ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీలలో ప్రతి గ్రామానికి పది మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రాంమోహన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద అంటూ ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎఈఓ పరశురామ్, ఈసీ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నేతలు

కట్టంగూర్, ఆగస్టు 22,(ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఎంఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన తెలంగాణ తెలుగుదేశంపార్టీ కట్టంగూర్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీపాద నందకుమార్ కుమార్తె శ్రీపాద శ్రావ్య-ప్రేమ్‌కుమార్‌ల వివాహ వేడుకలను పలువురు టిటిడిపి రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో టిటిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు ఉన్నారు. ఈకార్యక్రమంలో శ్రీపాద నందకుమార్ లలిత దంపతులతోపాటు శ్రీపాద శ్రీనివాస్, శ్రీపాద గోవర్ధన్,శ్రీపాద రామకృష్ణ, నందకుమార్ తనయుడు శ్రీపాద శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్లేస్మెంట్‌లతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



విశ్వవిద్యాలయంలో ప్లేస్మెంట్‌లతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరుస్తుందని, ఇందుకు విద్యార్థుల నుండి మంచి స్పందన లభిస్తుందని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ వై.ప్రశాంతి తెలిపారు.గురువారం ఇన్నిసెంట్ ప్రై.లి.మి, ఎన్సో సర్వీసెస్ ప్రై.లి.మి., అస్పైర్ సాఫ్ట్‌వేర్ లలో ఐటి రంగానికి చెందిన వారికి, అదే విధంగా నాన్ ఐటి రంగానికి చెందిన జెన్‌ప్యాక్ట్ మరియు టెక్ మహీంద్రా సంస్థల ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో ప్లేస్మెంట్ సెల్ మరియు మ్యూజిక్ బాక్స్ సంముక్త ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవ్‌లో 170 మంది విద్యార్థులు పాల్గొనగా 70 మంది విద్యార్థులకు ఉద్యోగఅవకాశాలు కల్పించినట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో శివప్రసాద్, నవీన్, భారత్, శశిధర్, తదితర కంపెనీల హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు.

## దేవాలయ భూముల ఫీల్డ్ వెరిఫికేషన్

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలో ఉన్న దేవాదాయ శాఖ కు చెందిన భూముల మీద సర్వే చేయించేందుకు ముందు చేయవలసిన ఫీల్డ్ వెరిఫికేషన్‌ను గురువారం ఆ శాఖ హైద్రాబాదు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.అనిత స్థానిక అధికారులతో కలిసి నిర్వహించారు.ఆలయ భూముల పరిరక్షణ కొరకు ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఆమె వెంట తహశీల్దార్లు, దేవాదాయ శాఖ పరిశీలకులు సుమతి, పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్, శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ఇంచార్జ్ మేనేజర్ అంబటి నాగిరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్‌కు దైద రవీందర్ పరామర్శ

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలంలోని అక్కెనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాదాసు చంద్రశేఖర్ తండ్రి మాదాసు సత్తయ్య అకాల మరణం చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగఢ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె,మట్టెలు పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులైన రాపెల్లి భాగ్యమచ్చయ్య కూతురు మంజుల వివాహానికి గురువారం కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె, మట్టెలు గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి తిరుమలేష్, సంఘం డైరెక్టర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ జరిగేనా

- చేప పిల్లల కోసం మత్స్యకారులు ఎదురుచూపులు

**ఎలిగేడు,ప్రభాతవార్త :** వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేయకపోవడంపై మండలంలో మత్స్యకారుల చేప పిల్లలు వేస్తారోనని వేస్తారో ఎదురుచూస్తున్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం చేపపిల్లల కార్యక్రమాన్ని చేపట్టింది. జూలై నెలలో వేయవలసిన చేపపిల్లలను ఆగస్టు నెలలో కూడా వేయకపోవడంపై మత్స్యకారుల్లో చేపపిల్లల పంపిణీ ఉంటుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నా చేపపిల్లల పంపిణీ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు చేపపిల్లలకు బదులు నగదు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన లాంటి ప్రతిపాదనను ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో ఆయోమయంలో ముదిరాజులు ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ముదిరాజులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చెరువుల్లో చేప పిల్లలను పంపిణీ చేయాలని మండల ముదిరాజ్ కులస్థులు కోరుచున్నారు. ఈ విషయమై జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్‌ను వివరణ కోసం ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు.

## సత్తయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన పుష్పక్క

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలంలోని అక్కెనపల్లి మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ తండ్రి మాదాసు సత్తయ్య అకాల మరణం చెందని విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్పక్క మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యతో కలిసి సత్తయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, గాయం శ్యాం సుందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు సింహాద్రి, జీడికల్లు, పల్లె నరేందర్ రెడ్డి, సత్తయ్య, వెంకన్న, రాజు, సూర అంజి, అశోక్ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహమూద్ అలీని పరామర్శించిన సిపిఐఎం నాయకులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



గుండె నొప్పితో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐఎం సీనియర్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మహమూద్ అలీని గురువారం ఆయన నివాసంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ కుమార్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు ఎండి సాదత్ అలీ లు కలిసి ఇంటివద్ద పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

జిల్లా విద్యాధికారి మాధవి



**రామగిరి, ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లాలోశుక్రవారం జరగబోయే జాతీయ అంతరిక్ష దినోత్సవం, కార్యక్రమాలను పాఠశాలల్లో ఘనంగా నిర్వహించా లని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి అన్నారు. భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ(ఇస్రో)గత ఏడాది ఇదేరోజున విక్రమ్ ల్యాండర్ సహాయంతో ప్రజ్ఞాన్ రోవర్ జాబిల్లి దక్షిణ ధృవంపై విజయవంతంగా దిగిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో విద్యార్థులకు ఆచారిత్రక ఘట్టాన్ని మరోమారు తిలకించే విధంగా మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాధికారి డి.మాధవి గురువారం ఒకప్రకటనలో తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాసరచన క్విజ్, ప్రముఖ శాస్త్రవేత్తలచే ఉపన్యాసాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆయా పోటీలకు సంబంధించిన విజేతలైన విద్యార్థుల వివరాలను సంక్షిప్తంగా నివేదిక రూపంలో పోటీలతో సహా ఎస్‌సిఈఆర్‌టి గూగుల్ ఫాంలో ఈనెల 24లోగా పొందుపరచాలని తెలిపారు.మరిన్నీ వివరాలకై జిల్లా సైన్స్ అధికారిని 9951504622 చరవాణిలో సంప్రదించాలని డీఈఓ పేర్కొన్నారు.

# ఆయకట్టు రైతులందరికి సాగునీరు వస్తుంది

**మొదటి పేజి తరువాయి :**

ఉదయ సముద్రం రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టు రైతులందరికి త్వరలోనే సాగునీరు వస్తుందని అందువల్ల రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సాగునీరు వచ్చే ఇన్‌ఫాల్ రెగ్యులేటర్‌ను అలాగే ఉదయ సముద్రం నుండి నీరు బయటకు వెళ్లే ఔట్ ఫాల్ రెగ్యులెటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కంపల్లి రిజర్వాయర్ హై లెవెల్ కెనాల్ ద్వారా ఉదయ సముద్రంలోకి నీరు వస్తుండగా ఉదయ సముద్రం నుండి డి-39, డి-40 ద్వారా ఆయకట్టు





భూములకు కెనాల్ ద్వారా నీరు వెళ్లటాన్ని కలెక్టర్ పరిశీలించారు. డి-39 కింద 10 వేల ఎకరాలు, డి-40 కింద 27 వేల ఎకరాలు సాగు అవుతుండగా నీటిమట్టం పెరిగిన తర్వాత కింది భాగంలో ఉన్న అన్ని చెరువులను, కుంటలను నింపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో సరిపోయినంత నీరు ఉన్నందున రైతులు ఎవరు తొందరపడి సాగునీటిని మళ్లించవద్దని కోరారు. హై లెవెల్ కెనాల్ కింద మూసి రివర్ కింది భాగంలో ఉన్న డి-55 వరకు నీరు అందించే ప్రయత్నాన్ని చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఉదయ సముద్రం కింద ఉన్న ఆయకట్టు రైతులు అందరికి సాగునీరు వస్తుందని అందువల్ల ఎవరు ఆందోళన చెందవద్దని తొందరపడి నీటిని మళ్లించుకోవద్దని ఆయన పునద్ఘాటించారు. జిల్లా కలెక్టర్ వెంట ఈఈలు జి.శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రావు, డిఈ ఆనందరావు, ఏఈలు, లస్కర్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లు ఉన్నారు.

# రుణమాఫీ పేర కాంగ్రెస్ ప్రభుత్వం రుణం చేస్తోంది

**-వంద శాతం రుణమాఫీ అయ్యేదాకా పోరాటం ఆగదు**

**-ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

రాష్ట్రంలో రైతు రుణమాఫీ పేరా కాంగ్రెస్ ప్రభుత్వం రుణం చేస్తుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు ఎలాంటి కీడు జరగొద్దని కోరుతూ తూర్పు రాజ గోపురం వద్ద పాప పరిహార పూజలు నిర్వహించి ముఖ్యమంత్రి చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపం



కాకుండా చూసి రక్షించాలని పూజలు నిర్వహించిన మాజీ మంత్రి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్న అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసగించే ప్రపకటన వంద శాతం అమలు అయ్యేవరకు పోరాటం ఆగదని హరీష్ రావు హెచ్చరించారు. 2024 ఆగస్టు 15లోగా రైతులందరికీ రుణ మాఫీ చేస్తా అని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి స్వామి మీద ఒట్టేసి రైతులను దగా చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పిలుపు మేరకు రైతు ధర్నా చేస్తున్నామన్నారు. బాల్కొండలో పోలీసులు ధర్నాలో పాల్గొనవద్దు అని ప్రజలకు నోటీసులు ఇచ్చారని తెలిపారు. కొండారెడ్డి పల్లిలో సరితా, విజయ రెడ్డి అనే జర్నలిస్టుల మీద దాడి చేయడం దారుణమన్నారు. అదిలాబాద్‌లో మొన్న రైతులను అరెస్టులు చేశారని, ప్రజారాజ్యంలో అణిచివేతలేనా, రైతులు బాధలు చెప్పుకునే హక్కు కూడా ప్రజలకు లేదాని ప్రశ్నించారు. ఎద్దు ఏడ్చిన ఏవుడం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నారు. పోలీసులు చట్టానికి బద్ధులై పని చేయాలన్నారు. ఏక కాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ చెయ్యక రెన్యూవల్ చేయమని రైతులపై ఒత్తిడి చేస్తుంది



నిజం కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అని మోసం చేసిన సీఎం ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో దేవుళ్ళ మీద ఒట్టు వేసిందని ధ్వజమెత్తారు. ప్రజలకు ఆ పాపం జరగవద్దని దివాల కోరు సీఎంను క్షమించాలని, ప్రజలకు మంచి జరగాలని యాదగిరిగుట్ట స్వామిని వేడుకున్నట్టు తెలిపారు. పంద్రాగస్టు అయిపోయింది కానీ రుణమాఫీ కాలేదన్నారు. నన్ను రాజీనామా చెయ్యి అన్నాడు. నేను అలా అనను, ప్రజలకు మంచి చేయడమే నాకు తెలుసన్నారు. పార్టీలు మారిన చరిత్ర నీది, ఓడిపోతే సన్యాసం తీసుకుంటానని సీఎం మాట తప్పారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల రైతులకు రుణమాఫీ అవుతున్నట్లు మంత్రి ఉత్తమ్ ప్రకటించగా మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రూ.12 వేల కోట్లని, సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ.17వేల కోట్లు కాగా మొత్తం 31 వేల కోట్లు చేసేది ఉందన్నారు. రుణమాఫీ అయ్యింది తక్కువ కానిది ఎక్కువని వ్యవసాయ మంత్రి తుమ్మల చెప్పిన మాటన్నారు. ఇంకా 56 శాతం రుణమాఫీ బాకీ ఉందని, రుణమాఫీ అందరికీ వచ్చేలా, రైతుబందు ఇచ్చేలా పోరాటం చేసేందుకు మాకు బలం ఇవ్వు అని దేవుణ్ణి వేడుకున్నట్లు హరీష్ చెప్పారు. రైతు బంధు త్వరగా ఇచ్చేలా పోరాటం చేస్తామన్నారు. స్పీకర్, ఎమ్మెల్యేలకు రుణమాఫీ వర్తిస్తుంది కానీ ఆర్టీసీ కార్మికులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. డిసెంబర్ 7 నే రైతు రుణమాఫీ చేసి ఉంటే రైతులపై వడ్డీ భారం పడేది కాదన్నారు. రైతు రుణమాఫీ కోసం యాదాద్రి నుండి యాత్ర ప్రారంభించాం. ఎమ్మెల్సే దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ డిసిసిబి చైర్మన్ గొంటి మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కల్లూరి రామ్ చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ జెడ్పిటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు ప్రోత్సాహం

**-సకాలంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాల సహకారం అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెల్లడించారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమటీ సమావేశం కలెక్టరేట్‌లో గురువారం జరిగింది. పరిశ్రమలకు అనుమతుల కొరకు టీఎస్ ఐపాస్ కమిటీతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. డిఐపిసి, టీఎస్ ఐపాస్ కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడుతూ.. కొత్త పరిశ్రమల స్థాపనకు కొత్తగా చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి సింగల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దర ఖాస్తులను పరిశీలించి తక్షణమే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ మేనేజర్ టి.సీతా రాం, ఎల్డీఎం బాపూజీ, సిపిఓ కిషన్, ఫైర్ ఆఫీసర్ జానయ్య, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఏ.ఆదిత్య, సిటిఓబి యాదగిరి, డిటిసిపిఓవి మాధవి, డిస్టిక్ గ్రౌండ్ వాటర్ అధికారి ఎం.బాలు, డిటిడిఓ కే.శంకర్, పి.వెంకటేశ్వర్లు, ఏడీఈ బి.ఉదయభాస్కర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## గ్రామస్తుల మొర ఆలకించిన కలెక్టర్ నారాయణరెడ్డి

**మొదటి పేజి తరువాయి :**

**చింతపల్లి,22ఆగష్టు,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం తక్కల్లపల్లి ప్రాథమి కోన్నత పాఠశాలలో పని చేస్తూ అనధి కారికంగా డిప్యూటేషన్‌పై విటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాం౯శాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడిని వెనక్కి రప్పించ డంలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృత కృత్యు లైనారని తెలుస్తుంది. మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలోని పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయుల కుగాను ఒక ఉపాధ్యాయుడు తన పదవి విరమణ సమీపిస్తున్న దృష్ట్యా సెలవుపై వెళ్లడంతో కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పాఠశాలలో ఉండాల్సివస్తుంది. దాంతో ఇద్దరు ఉపాధ్యాయులు 7 తరగతులకు ఎలా బోధించ గలరని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నా చేసిన సంఘటన వార్త శీర్షికలో గురువారం " కలెక్టర్‌గారు మా గోడు వినరూ" అనే కథనానికి కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్పందించి విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అనధికారికంగా డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయున్ని తాను పని చేస్తున్న పాఠశాలకు వెళ్లాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్పందనపట్ల గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేస్తూ ,కృతజ్ఞతలు తెలిపారు.




## విష జ్వరాలకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టిన అధికారులు

**మర్రిగూడ,22ఆగష్టు,ప్రభాతవార్త:**

విష జ్వరాలు,సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండటానికి పరిసరాల



పరిశుభ్రత ఎంతో అవసరం అని మర్రిగూడ ఎంపిడివో జిసి. మున్నయ్య అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడానికి ప్రజలు ముందకు రావాల్సిన అవసరం ఉందని సంబందిత అధికారులు ప్రజలకు సూచించారు. వాడవాడల నిల్వ నీటి తొట్లనుండి నీటిని పారద్రోలారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, అవి కుట్టడం వల్ల పలు విష జ్వరాలు వస్తాయని, జ్వరాలకు సంబందించిన పరిస్థితులకు వివరించారు. అదేవిదంగా త్రాగు నీటి విషయంలో పలు జాగ్రత్తలు వహించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మర్రి గూడ పంచాయతీ సెక్రటరీ యూసఫ్, ప్రభుత్వ వైద్యాధికారి సుమన్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాశాఖల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వీధి కుక్కల నివారణ చర్యలు తీసుకునేందుకు ఆయా శాఖల సిబ్బందితో చర్చనీయాంశం జరగడం కొస మెరుపు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని రామ్ శెట్టిపల్లికి చెందిన లక్కాకుల లక్ష్మీకి రూ.60వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య సహకారంతో వాసాలమర్రి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ పోగుల శ్రీనివాసు, సీనియర్ నాయకుడు పోగుల నర్సింలు, లక్కాకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

